
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 నల్లగొండ
గురువారం 3 ఆగస్టు 2017



● యాదాద్రిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం



యాదాద్రిలోని బాలాలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా హోమం నిర్వహిస్తున్న అర్చకులు

20

అమ్మో... వానాకాలం

మురుగు... మరుగయ్యేదెన్నడో?

సూర్యాపేటలో ఎస్టీపీకి జాడ లేని నిధులు ● అటకెక్కిన రూ.42 కోట్ల ప్రతిపాదనలు

నల్లగొండ, మిర్యాలగూడలో యూజీడీ పనులు నత్తనడకన

ఉమ్మడి జిల్లాలోని మూడు మునిసిపాలిటీల్లో ఇదీ నాలాల దుస్థితి

(నల్లగొండ)

పట్టణాల్లో పారిశుధ్యం నిర్వహణ, మురుగు కాల్వలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులు అటు ప్రభుత్వానికి ఇటు మునిసిపల్ అధికారులకు పట్టడం లేదు. కొద్దిపాటి వర్షాలకే వీధులు జలమయమవుతున్నాయి. నాలాలు, కాల్వలు ఆక్రమణకు గురవడంతో రోడ్లపైకి మురుగు పొంగి ప్రవహిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో పట్టణాల్లో పరిస్థితి దారుణంగా మారింది. ప్రధానంగా ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు నత్తనడకన సాగున్నాయి. నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేటలో పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పారిశుధ్య సమస్యతో దోమల బెడద తీవ్రమైంది. ఇక క్రిమికీటకాలైతే ఇళ్లలోకే వస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. మురికివాడల్లో జనం పరిస్థితి చెప్పనలవిగా ఉంది.

7లో



వర్షం వస్తే నల్లగొండలో పరిస్థితి ఇదీ..



పేటలో కొనసా...గుతున్న నాలా పనులు





నిధులు నిల్ జడ్పీ డల్

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

(నల్లగొండ)

నిధులు లేక నీరసిస్తున్న జడ్పీలో సర్వసభ్య సమావేశాలు నీరసంగా సాగుతున్నాయి. ప్రజా సమస్యలకు పరిష్కార వేదికైన జిల్లాపరిషత్‌లో అర్థవంతమైన చర్చలు ఉండటం లేదు. కేవలం రూ.3కోట్ల జనరల్ ఫండ్‌తో జడ్పీ పాలన సాగుతుండగా, అభివృద్ధి పనులు లేక సభ్యులు ఉత్సవ విగ్రహాలు మారారు. దీనికి తోడు ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం లోపించింది.

- ఉత్సవ విగ్రహాలుగా ప్రజాప్రతినిధులు
- ప్రజా సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి
- కుంటుపడిన మారుమూల ప్రాంతాల అభివృద్ధి
- అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లేమి
- ప్రతీసారి మొక్కుబడిగా సమావేశాలు

7లో

చేప పిల్లల పెంపకానికి ప్రణాళికలు

రూపొందించాలి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

20

మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్

పిల్లలందరికీ వేయించాలి

కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

20



పరిహారం, పునరావాసం

తరువాతే...

అధికారులకు తేల్చిచెప్పిన బస్వాపూర్ ముంపు బాధితులు

20

పంటల విస్తీర్ణం

79 శాతం

ఖరీఫ్‌లో ముగిసిన మెట్ట పంటల సాగు కాలం

వరిపై సన్నగిల్లుతున్న ఆశలు, రికార్డు స్థాయిలో పత్తి



6లో

సమపాళ్లలో... ఆరోగ్యం



ఈ కాలం పిల్లల్లో చాలా మంది అయితే బలహీనంగానో, లేదంటే లావుగానో కనిపిస్తున్నారు. ఈ రెండింటికీ మధ్య ఆరోగ్యంగా వుంటున్నవారు చాలా కొద్దిమంది మాత్రమే. సరైన పోషకాహారం లేకపోవడం వల్లే పిల్లల్లో వయస్సుకు తగిన ఎదుగుదల లోపిస్తున్నదనేది వైద్యుల వాదన. పిల్లలు ఏది కోరితే...అది కొనిచ్చేవారే సిటీలో అధికం. ఆటవస్తువుల సంగతేమో గానీ...తినడానికి వారు ఏమి అడిగినా కాదనకుండా తెచ్చిపెడతారు. అలా తీసుకునే ఆహారం పోషకాలతో నిండినది కాకపోవడంతోనే ఇబ్బందులు వస్తున్నాయి.

ఈ తరం పిల్లలు ఎక్కువగా చాక్లెట్లు, ఐస్‌క్రీములు, ఫాస్ట్ ఫుడ్స్ (పిజ్జాలు, బర్గర్‌లు, ఛాట్‌లు, నూడుల్స్)పైనే మక్కువ చూపిస్తున్నారు. పైగా ఇంట్లో చేసే ఆహారం అంటే ముఖం పక్కకు తిప్పేసుకుంటున్నారు. వారికి ఎంత నచ్చజెప్పినా రెండు ముద్దలకు మించి తినడం లేదు. ఈ కారణాలతో వారిలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

అబ్బాయిలైతే ఒబేసిటీతో లావుగా మారడం, అమ్మాయిలైతే సన్నగా, పొట్టిగా వుండిపోవడం జరుగుతోంది. స్వీట్లు ఎక్కువగా తినడం వల్ల కార్బోహైడ్రేట్ల శాతం ఎక్కువై ప్రోటీన్ల స్థానాన్ని కూడా అవి ఆక్రమిస్తున్నాయి. దానివల్ల ఒంట్లో నీరు చేరి ఒబేసిటీకి దారితీస్తోంది. ప్రోటీన్లతోపాటు కార్బోహైడ్రేట్లు కూడా లోపించిన వారు సన్నగా, పీలగా వుండిపోతారు. వీరికి తరచూ డయేరియా, వాంతులు అవుతుంటాయి. పిల్లలైనా, పెద్దలైనా శరీరానికి అన్ని రకాల పోషకాలు కావాలి. అందుల్లో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫ్యాట్ కంటెంట్, మినరల్స్, విటమిన్లు అన్నీ తగిన మోతాదుల్లో ఉండాలి.

వయసుకు తగ్గ బరువుపై శ్రద్ధ పెట్టాలి

పుట్టిన ప్రతి పాప ఐదు నెలల వయసు వచ్చేసరికి పుట్టినప్పటి బరువుకు రెట్టింపు బరువు కలిగి ఉండాలి. అలాగే ఏడాది వయసులో మూడింతల బరువు, ఏడాది తర్వాత బర్త్ వెయిట్‌కు నాలుగురెట్ల బరువు కలిగి వున్నప్పుడే ఆపాప సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉన్నట్లుగా నిర్ధారించవచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పుట్టిన చాలా మంది పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తును కలిగి ఉండడం లేదని, అందుకు తక్కువ ఆహారం లేదా అతిగా ఆహారం అందించడమేనంటున్నారు ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు. గర్భిణులుగా ఉన్న సమయంలో స్త్రీలు నాసియా (వాంతు)లతో బాధపడుతుంటారు. దాంతో సరిగా ఆహారాన్ని తీసుకోకపోవడంతో పుట్టే పిల్లలు తక్కువ బరువుంటారు. దీంతో బరువు పెరగాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు అధికంగా ఆహారాన్ని అందిస్తుంటారు. దీనివల్ల వారి శరీరానికి కావాల్సిన దానికంటే అధిక పోషకాలు అందడంతో వయస్సుకు మించిన బరువుతో ఊబకాయులుగా మారతారు. మరికొందరు తల్లిదండ్రులు అతి గారాబంతో వారికి అధిక కొవ్వు పదార్థాలు కలిగిన పిజ్జా, బర్గర్, కేక్, చిప్స్‌లాంటి జంక్ ఫుడ్ ఎక్కువగా తినిపించడం వల్ల ఊబకాయులుగా మారుతున్నట్లు నిన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది.

ఇవి వద్దు.. : కార్బోహైడ్రేట్లు అధికంగా వుండే స్వీట్లు, ఐస్‌క్రీములు, ఫాస్ట్‌ఫుడ్ తీసుకోవడం వల్ల నోటిలో పళ్లు త్వరగా పాడైపోతాయి. ఒబేసిటీ వస్తుంది. త్వరగా అలసిపోతారు. ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోతుంది. ఊపిరితిత్తులు బలహీనంగా తయారవుతాయి. పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదగాలంటే... తృణధాన్యాలు, పప్పు దినుసులు, వెన్న, గుడ్లు, చేప, పాలు, పెరుగు, అయోడిన్ ఉప్పు, ఆకుకూరలు, పుల్లటి పండ్లు రెగ్యులర్‌గా తినిపించాలి.రోజుకు ఒక యాపిల్ తింటే ఆరోగ్యంగా అంటారు కానీ అంతకంటే తక్కువ ధరకు లభించే జామ, ఉసిరిని రోజూ తినిపిస్తే...అంతకంటే ఎక్కువ ఆరోగ్యంగా ఉంటారు. పిల్లలకు అన్ని రకాల కూరగాయలతో కిచిడి చేసి పెడితే...అద్భుతంగా ఉంటుంది.

ఎంత కావాలో.. అంతే తినాలి

పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే వారికి అన్ని రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అవసరం. శరీరానికి వ్యాయామం కూడా ఎంతో ముఖ్యం. అయితే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన మన భావిపౌరుల పరిస్థితి అలా లేదు. అనేక మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. పిల్లలు సన్నగా ఉన్నా, అధిక బరువు ఉన్నా దానికి కారణం సమతుల ఆహార లోపమే. దీనిపై ఇటీవల జాతీయ పోషకాహార సంస్థ (నిన్) ఓ సర్వే నిర్వహించింది. పిల్లల సమతుల ఆహార లోపంతో బాధపడుతున్నారని గుర్తించి దానికో పరిష్కార మార్గం అన్వేషించింది. ఇందులో భాగంగా పాఠశాలల్లో ఊర్జా క్లబ్‌లను ఏర్పాటుచేయాలని సూచించింది. విద్యార్థులు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎప్పుడు తీసుకోవాలి, ఎలాంటి వ్యాయామం చేయాలి, ఆరోగ్యం విషయంలో ఏం జాగ్రత్తలు పాటించాలనే విషయాలను నిన్ శాస్త్రవేత్తలు ఈ క్లబ్ సభ్యులకు వివరిస్తారు. క్లబ్ సభ్యులు వీటిని పాటించడంతో పాటు తమ తోటివారు అచరించేలా చొరవ చూపుతారు. ఇంటి చుట్టుపక్కల జనానికి కూడా అవగాహన కలిగిస్తారు.

“మమ్మీ, మమ్మీ!! ఈ రోజు అన్నయ్య స్కూల్లో రన్నింగ్ రేస్ పెడితే...పరిగెత్తలేక మధ్యలో పడిపోయాడు మమ్మీ. చూడు...కాలికి ఎంత దెబ్బ తగిలిందో..!” అంటూ ఇంటికి రాగానే కంప్లయింట్ చేస్తుందో చిన్నారి.

“ఏం నాన్నా !? డైరీలో హోమ్ వర్క్ రాసుకోలేదు. టీచర్ ఏమీ ఇవ్వలేదా?” అంటూ బుజ్జిగాడిని అడుగుతుంది అమ్మ. “టీచర్ బోర్డు మీద రాశారు మమ్మీ. కానీ నాకు సరిగ్గా కనిపించలేదు. మసక మసకగా అనిపించింది. కరెక్ట్‌గా చూసి రాసుకుందామనే సరికి బెల్ అయిపోయింది.” నసుగుతూ చెబుతాడో బుజ్జాయి.

...స్కూల్‌కు వెళ్లే పిల్లలున్న ఇంట్లో ఇలాంటివి మామూలే. అలాగని సాధారణ విషయాలుగా కొట్టిపడేస్తేనే ఇబ్బంది. అదే వద్దంటున్నారు సైకాలజిస్టులు, వైద్యులు. పైన చెప్పుకొన్న మూడు సమస్యలు రొటీన్‌గా జరిగేవే అయినప్పటికీ పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులకు అవి సంకేతాలని, త్వరగా మేల్కొనకపోతే...అవి తీవ్రమయ్యే ప్రమాదం ఉన్నదని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

సమస్య ఎక్కడుందీ?

ఇప్పటి పిల్లలకు వ్యాయామం తగ్గిపోయింది. ఆటపాటలు అంతగా లేవు. స్కూలు, ట్యూషన్, టీవీ ఇదే వారి ప్రపంచం. తల్లిదండ్రులు కూడా పిల్లల మీద అతి గారాబంతో వాళ్లకు అవసరమైన ఆహారం కంటే అధికంగా ఇస్తున్నారు. అంటే అధిక కేలరీలు ఇచ్చేస్తున్నారు. దీంతో అనేక మంది పిల్లలు ఊబకాయంతో బాధపడుతున్నారు. దాంతో పాతికేళ్ల వయసులోనే ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మధుమేహం, గుండె సంబంధమైన అనేక జబ్బుల బారిన పడుతున్నారని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బార్కర్స్ హైపోసిస్ థియరీ ప్రకారం పిల్లలకు పోషక విలువలు కలిగిన మంచి ఆహారంతో పాటు, రోజుకు 45 నిమిషాల పాటు వ్యాయామం అవసరం. అలాగే ప్రతి పిల్లవానికి రోజుకు 350 కిలో కేలరీల శక్తిని అందించే ఆహార పదార్థాలు ఇవ్వాలి.

విటమిన్ల ఆవశ్యకతే వేరు

విటమిన్-ఎ: చాలా అవసరం. ఇది లోపిస్తే రోగ నిరోధకశక్తి కొరవడుతుంది. కంటిచూపు మందగిస్తుంది. చర్మసంబంధ వ్యాధులు త్వరగా సోకుతాయి. ఇవిరాకుండా వుండాలంటే.. ఆకుకూరలు, పండ్లు బాగా తినాలి. పచ్చగా వుండి.. దోరపండుగా మారే అన్ని రకాల పండ్లు తీసుకోవచ్చు.

విటమిన్-బి : ఇది లేకుంటే..రక్తహీనత ఏర్పడుతుంది. బెరిబెరి (వ్యాధుల సమూహం) బెడద అధికమవుతుంది. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి తృణధాన్యాలు, కాలేయం(లివర్), గుడ్లు, పాలు బాగా తీసుకోవాలి.

విటమిన్-సి : ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని వృద్ధి చేస్తుంది. రక్తం ఇమిడేటట్లు చూస్తుంది. పండ్లు, కూరగాయల్లో ఎక్కువగా వుంటుంది. ముఖ్యంగా జామ, టమాటా, ఉసిరి, బత్తాయి, నిమ్మ తదితరాల్లో ఇది పుష్కలంగా వుంటుంది.

విటమిన్-డి: ది ఎముకలు బలంగా వుండేందుకు దోహదపడుతుంది. కాల్షియమ్‌ను త్వరగా అబ్‌సార్బ్ చేసుకుంటుంది. సూర్యకిరణాల్లో ఇది ఎక్కువ. రోజూ కొద్దిసేపు ఎండలో ఆడుకుంటే చాలు. శరీరానికి అవసరమైన ప్రోటీన్లు అధికంగా పప్పుదినుసుల్లో ఉంటాయి. చిక్కుళ్లు, పాలు, గుడ్లు, చేపలు కూడా ప్రోటీన్లను అందిస్తాయి. ప్రోటీన్ల వల్ల కండరాలు రూపుదిద్దుకుంటాయి. రక్తం కావలసినంత తయారవుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తల వెంట్రుకలు బలంగా వుండి, చర్మం తేజోవంతంగా మారుతుంది.



మృతదేహంతో ఆందోళన

చండూరు: మృతదేహంతో నిందితుల ఇంటి ఎదుట ఆందోళన వివాదాస్పదమైంది. మండలంలోని ఇడికూడ గ్రామంలో ఈ నెల 30న హతమైన నల్ల వెంకటమ్మ అనే వివాహిత మృత దేహం సోమవారం లభ్యం కాగా, మంగళవారం పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం మృత దేహాన్ని గ్రామానికి తరలించారు. ఈ సందర్భంగా బంధువులు మృతదేహాన్ని నిందితులుగా అనుమానిస్తున్న వారి ఇంట్లో వేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. మృతురాలికి ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉండడంతో నిందితులుగా అనుమానిస్తున్న వారి నుంచి డబ్బులు వసూలు చేసి ఆ పిల్లల పేరున డిపాజిట్ చేయాలని బంధువులు నిర్ణయించారు. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి నగదు ఇచ్చేలా ఒప్పందం కుదరడంతో బుధవారం దహన సంస్కారాలు నిర్వహించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా

నిడమనూరు: మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి, నిషేధిత అక్రమ గుట్కా విక్రయదారులకు జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రాధాకృష్ణమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. కోర్టు నాజిర్ దైద శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మద్యం తాగి వాహనం నడిపిన కేసులో త్రిపురారం మండల కేంద్రానికి చెందిన జే. భరత్‌రెడ్డి, దామోదర్, రామచంద్రయ్య, త్రిపురారం మండల పరిధిలోని దుగ్గెపల్లికి చెందిన బీ. వెంకటేశ్వర్లుకు రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారని తెలిపారు. నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన వంగాల వేణు వద్ద 55 నిషేధిత గుట్కా పాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం కోర్టులో హాజరు పరచగా నిందితుడికి రూ.వెయ్యి జరిమానా విధించారని ఆయన తెలిపారు.

చేపల దొంగల అరెస్టు, రిమాండ్

మిర్యాలగూడ అర్బన్: పట్టణానికి చెందిన బబ్లూ, నయీం, నరేష్, రమేష్, మధు అనే ఐదుగురు వ్యక్తులు రాత్రివేళల్లో దొంగతనంగా చేపలను పట్టుకెళ్తున్నట్లు గుర్తించి బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ భిక్షపతి తెలిపారు. పట్టణ సమీపంలోని చిన్నచెరువులోని చేపలను రాత్రివేళల్లో దొంగతనంగా పట్టుకెళ్తున్న వ్యక్తులపై సొసైటీ సభ్యులు ఇటీవల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ భిక్షపతి చెరువు పరిసరాల్లో రాత్రివేళల్లో మూడు రోజులుగా పోలీస్ నిఘా ఏర్పాటు చేశారు. రెండురోజుల క్రితం చెరువులో చేపలను దొంగతనంగా పట్టుకెళ్లేందుకు వచ్చిన యువకులు పోలీసుల ను గమనించి పరారైనట్లు సీఐ తెలిపారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు



ఆంజనేయస్వామి రాతి ప్రతిమను తొలగించిన దృశ్యం

మర్రిగూడ: మండలంలోని పాత చర్లగూడెంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి రాతి ప్రతిమను తొలగించి గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చర్లగూడ గ్రామ చెరువు సమీపంలో పాత చర్లగూడెం ఉండేదని అక్కడ ఆంజనేయ ప్రతిమను పూర్వీకులు ప్రతిష్టించి ఇప్పటి వరకు పూజలు నిర్వహిస్తున్నారు. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధు లు ఉన్నాయని నమ్మి మంగళవారం రాత్రి కుంకుమ, పసుపు, నిమ్మకాయలు వేసి తవ్వకాలు జరిపారు. పూ ర్వీకులు ఈ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిం చడమే కాకుండా ఈ గ్రామానికి ప్రత్యేకత ఉన్నట్లు గ్రామస్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

మానసిక సంఘర్షణతో వివాహిత ఆత్మహత్య

హాలియా: హాలియాలోని రెడ్డికాలనీలో బుధవారం వివాహిత ఆత్మహత్య చేసుకుంది. హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకునిగా పని చేస్తున్న వర్కాల ఆదిరెడ్డి భార్య తులసీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. భర్త ఆదిరెడ్డి ఇంటికి వచ్చి చూడగా తులసీ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఉండడంతో తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వారు పోలీసులకు సమాచారాన్ని అందించగా హాలియా ఎస్ఐ వెంకట్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతురాలు తులసీ తన చావుకు ఎవరూ కారణం కాదని, తాను భర్త, పిల్లలను సరిగా చూసుకోలేకపోతున్నానని ఎంత ప్రయత్నించినా మారలేకపోతున్నానని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసిన సూసైడ్ నోట్ లభ్యమైంది. వా టిని ఎస్ఐ సీజ్ చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం ని మిత్తం కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒ క్కరూ తల్లి చనిపోయి న విషయం గ్ర హించలేని ఇద్దరు చిన్నారులను చూసి కంటతడి పెట్టారు.



తులసీ మృతదేహం

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన గన్నేబోయిన ముత్యాలు (28) మృతదేహం అక్కంపల్లి రిజర్వాయర్ సమీపంలోని చెట్ల పొదల్లో బుధవారం లభ్యమైంది. చెట్ల పొదల్లో మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు పో లీసులకు సమాచారం అందించారు. గుడిపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా తిరుమలగిరికి చెందిన గన్నేబోయిన ముత్యాలుగా గుర్తించారు. మూడు రోజుల క్రితం కనిపించకుండా పోయిన ముత్యాలు శవమై కనిపించడంతో ఎవరైన హత్య చేశారా, లేక ఆత్మహత్యకు పాల్పడ్డారా అ న్న కోణంలో పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు. మృతుడికి రెండు నెలల క్రితం వి వాహమైంది.

పేకాటస్థావరంపై పోలీసుల దాడి

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని రామచంద్రగూడెంలో పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి జూదరు లను అదుపులోకి తీసుకున్నారు. జూదరులు పేకాట ఆడుతున్నారని బుధవారం పోలీసులకు స్థానికులు సమాచారం అందించగా, ఎస్ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న వాసు, గురుమూర్తి, శ్రీనివాస్, రమేష్, బంగారయ్యలను అదుపులోకి తీసుకున్నారు. జూదరుల నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 6400 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ భిక్షపతి తెలిపారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothisnpur
@gmail.com
4 మునుగోడు
నల్లగొండ ● గురువారం 3 ఆగస్టు 2017
మునుగోడు | చండూరు | నాంపల్లి | మర్రిగూడ

మండలంలో ఎమ్మెల్యే పర్యటన నేడు

చండూరు: మండలంలో గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పర్యటించనున్నారని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెదగోని వెంకన్న తెలిపారు. బోడంగిపర్తి, శిర్దపల్లి గ్రామాల్లో గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

శిథిలావస్థలో ప్రభుత్వ క్వార్టర్స్

మర్రిగూడ: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. సిబ్బందికి ఏర్పాటు చేసిన క్వార్టర్స్‌లో కనీస మౌలిక సదుపా యాలు లేకపోవడంతో వారు అద్దె గృహాల్లో ఉండే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ క్వాటర్స్‌లో సిబ్బంది ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించేవారు. లక్షలు వ్యయంతో సిబ్బంది కోసం భవనాలు నిర్మాణం చేపట్టినప్పటికీ మౌళిక వసతులులేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. కాగా ఈ క్వార్టర్స్ అసాంఘీక కలాపాలకు నిలయంగా మారాయని పలువురు పేర్కొన్నారు. అధికారులు స్పందించి నిరుపయోగంలో ఉన్న ఈ భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

క్వాటర్స్‌కు మరమ్మతులు చేపట్టాలి



రూ. లక్షల వ్యయంతో ఆసుపత్రి సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్స్ శిథిలాస్థకు చేరాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

– గ్యార నర్సమ్మ, వైస్ ఎంపీపీ



శిథిలావస్థకు చేరిన క్వార్టర్స్

గ్యాస్ సబ్సిడీని ఎత్తివేసే ఆలోచనను

విరమించుకోవాలి: సీపీఐ

చండూరు: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీని ఎత్తివేసే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని సీపీఐ జిల్లా నాయకురాలు, మాజీ జడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తు ధరలు పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులెదు ర్కొంటున్నారన్నారు. కాగా గ్యాస్ ధరను నెలకు రూ. 4 మేర పెంచాలన్న నిర్ణయంతో సామాన్యునిపై పెనుభారం పడే అవకాశముందన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని లేనియెడల సీపీఐ అధ్వర్యంలో ఆందోళనా చర్యలను చేపడతామని ఆమె హెచ్చరించారు. సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు నలపరాజు సతీష్, జెట్టి యాదయ్య, కర్నాటి వెంకటేశం పాల్గొన్నారు.

ఖేల్ భారత్‌ను జయప్రదం చేయాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

చండూరు: పండిట్ దీన్‌దయాళ్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బీజేవైఎం అధ్వర్యంలో ఈ నెల 4 నుంచి ఎన్‌జీ కళాశాల ఆవరణలో ఖేల్ భారత్‌ను నిర్వహించనున్నట్లు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు భూతరాజు శ్రీహరి తెలిపారు. బుధవారం దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు భూతరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు పులకరం నాగరాజు, పడసనబోయిన శ్రీను, భూతరాజు శంకర్, బొమ్మరగోని నాగరాజు, గజ్జల హన్మంతురెడ్డి, సోమరాజు, సంగెపు సాయి, దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మండల నూతన కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

మునుగోడు రూరల్: తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా పులిపలుపుల గ్రామానికి చెందిన కాయితి వెంకన్న ఎన్నికయ్యారు. బుధవారం ముదిరాజ్ మండల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. అలాగే యువజన సంఘం మండల అధ్యక్షుడిగా సూర అంజనేయులు, కార్యదర్శిగా కాయితి రామలింగం ముదిరాజ్‌లను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క రాంబాబు నేష్ ముదిరాజ్, నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం రఘుపతి తెలిపారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు.

టీఎస్‌యూ ప్రథమ రాష్ట్ర మహాసభ 5న

మునుగోడు: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 5వ తేదిన తెలంగాణ స్టుడెంట్స్ యూనియన్(టీఎస్‌యు) ప్రథమ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా నాయకుడు లింగంపల్లి నవీన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలిసారిగా జరిగే టీఎస్‌యూ మహాసలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో టీఎస్‌యూ నాయకులు అజీజ్ పాష, కోటేష్, రామకృష్ణ, దిలీప్, ప్రవీన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు అమృతం...



ఊకొండి గ్రామంలో ప్రదర్శన...

మునుగోడు/మునుగోడు రూరల్: బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని మునుగోడు, ఊకొండి గ్రామాల సర్పంచ్‌లు పందుల నర్సింహ, దొడ్డి యాదగిరి అన్నారు. బుధవారం మునుగోడు, ఊకొండి గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తల్లిపాలు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు పట్టించడం మరవవద్దని, బిడ్డ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని వారు అన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపా. ధ్యాయులు యాదగిరిరెడ్డి, రాంరెడ్డి, ఏఎన్‌ఎంలు పద్మ, గ్లోరి, ధనమ్మ, మునుగోడు, ఊకొండి, సింగారం, రత్తుపల్లి, గంగోరిగూడెం గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్‌లు సిహెచ్ లక్ష్మి, బి.సుమలత, ధనమ్మ, లింగమ్మ, పద్మ, యశోద, మంగమ్మ, మంజుల, రాణి, ఉమారాణి, పిల్లల తల్లులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

296వ రోజుకు

మండల దీక్షలు

చండూరు: మండలం కోసం గట్టుప్పల ప్రజలు చేపడుతున్న దీక్షలు బుధవారం నాటికి 296వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం మాట్లాడుతూ గట్టుప్పలను వెంటనే మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సాధన కమిటీ సభ్యులు భీమగాని మల్లేశం, మోదుగు బాల్‌రెడ్డి, పెదగోని రాములు, రమేష్ నేత, ఎండీ.అబ్బాస్, కె.రవితేజ తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న గ్రామస్థులు

కైలాష్‌నేతకు

పలువురి పరామర్శ

మునుగోడు: మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాష్‌నేత తల్లి సావిత్రమ్మ తీవ్ర అస్వస్థతకు గురై మంగళవారం మృతి చెందారు. బుధవారం పలువురు కైలాష్‌ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వం డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ విద్యార్థుల సమక్షంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకార వేతనాలు, ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలు రూ.200 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

త్వరలో ఈ-పాస్‌పుస్తకాలు

● తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



గ్రామ సభలో పాల్గొన్న తహసీల్దార్

మునుగోడు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఈ- పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తుందని తహసీల్దార్ వై. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జమస్థాన్‌పల్లిలో రైతుల భూమి వివరాల నుఆధునీకరించడంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ ముంత యాదగిరి, కార్యదర్శి, గ్రామాస్థులు తదిత రులు పాల్గొన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.20, బెండ 45, కాకర 25, బీర 36, ఆలుగడ్డ 20, దొండ 20, వంకాయ 15, గోకరకాయ 35, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 40, క్యాబేజీ 10, క్యారెట్ 20, బీట్‌రూట్ 30, బీన్స్ 40, కీరా 30, మునగ 35

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

డీబీఆర్ ఇళ్లకు అర్హులను ప్రకటించాలి

● సీపీఎం పట్టణ కార్యదర్శి సయ్యద్‌హాషం

గొల్లగూడ: పట్టణంలో సుమారు 10 వేల మంది డీబీఆర్ ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వెంటనే అర్హులను గుర్తించి జాబితా ప్రకటించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సయ్యద్ హాషం, పట్టణ నాయకుడు కుంభం కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం 21వ వార్డ్ శాఖ సమావేశం డాక్టర్స్ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా హాషం మాట్లాడుతూ 21వ వార్డ్ అభివృద్ధిపై నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టి సారించాలని కోరారు. వార్డులోని తాగునీరు, అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, డ్యామేజి విద్యుత్ స్తంభాలు, లో ఓల్టేజ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కుంభం కృష్ణారెడ్డి, వార్డు శాఖ నాయకులు ఆకుల అంజయ్య, నేలపట్ల రఘునాథం, అంశల యాదగిరి, లోకసాని జాన్ రెడ్డి, గనిపల్లి రాములు, గంట్ల నరసింహ, పందిరి భాస్కర్, మాతంగి రాజుకుమార్, వింజమూరి మల్లయ్య, కత్తుల లక్ష్మి, కత్తుల ముత్తయ్య, సాకే వెంకటేశ్వర్లు, సల్లోజు విష్ణుమూర్తి, బి.మల్లేష్, కల్లెట్ల వెంకన్న, జి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షకు బీసీ సంఘం మద్దతు



దీక్షలకు మద్దతు తెలుపుతున్న బీసీ సంఘం నాయకులు

పానగల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టేందుకు దీక్ష నిర్వహిస్తున్న ఎమ్మార్ఎస్ నాయకులకు బీసీ విద్యార్థి సంఘం బుధవారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్‌లో నిర్వహిస్తున్న దీక్షకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్‌గౌడ్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శిరసవాడ నరసింహ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టెల శివకుమార్ మాట్లాడారు. 23 సంవత్సరాలుగా మాదిగల వర్గీకరణ న్యాయమైన పోరాటాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు. ఇప్పటికైనా రానున్న పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టాలని, గత నవంబర్‌లో జరిగిన మాదిగల ధర్మయుద్ధ మహాసభలో కేంద్ర రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులు ఆ సభలో మాట్లాడారు. ఇప్పటికైనా ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు తీగల రత్నం మాదిగ, బకరం శ్రీనివాస్ మాదిగ, స్వామి మాదిగ, సైదులు, మోహన్, కమలమ్మ, సత్యనారాయణ, శంకర్, శ్రీశైలం, కోటేష్, దయాకర్ పాల్గొన్నారు.

'చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంత చేయాలి'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: పార్లమెంట్ బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బిసిలకు యాబై శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి జాతీయ స్థాయిలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6,7,8, తేదీల్లో చేపట్టనున్న చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు పిలుపు నిచ్చారు. ఈమేరకు బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో చల్లో డిల్లీ కార్యక్రమ వాల్‌పోస్లర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జాతీయ బిసి కమీషన్‌కు రాజ్యాంగ బద్దత కల్పించే బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే రాజ్యసబలో అమోదింపజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకలు వైద్యుల సత్యనారాయణ, గండిచేర్వు వెంకన్నగౌడ్, కాసోజు విశ్వనాధం, నకిరేకంటి కాశయ్య, కాశిమోని, శంకర్, చిక్కుళ్ల రాములు, బూడిద మల్లిఖార్జున్, స్వామి, దండెంపల్లి కళ్యాణ్, మధు, గిరి, సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు





నల్లగొండ సమీపంలోని పొలాల్లో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మహిళలు నాట్లువేసే పనిలో నిమగ్నం కాగా..., పిల్లలు నారు పంచే పనిలో బిజీగా మారుతున్నారు. ఎవరి పొలంలో వారు ఒకరోజు స్కూలుకు డుమ్మాకొట్టి నారు పంచేపనిలో ఇలా కనిపిస్తున్నారు..

జాతీయ జెండా రూపకర్త

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

● విద్యావేత్త చినవెంకట్‌రెడ్డి

నల్లగొండ కల్చరల్: జాతీయ జండా సృష్టి కర్త పింగళి వెంకయ్యకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలని ప్రముఖవిద్యావేత్త చిన వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గీతా విజ్ఞాన ఉన్నత పాఠశాలలో జరిగిన పింగళి వెంకయ్య 140వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ ఏటనే యుద్ధంలో చేరాలనే కోరికతో బొంబాయి వెళ్లి సైన్యంలో చేరి ఆఫ్రికాకు వేళ్లి అక్కడ గాంధీజీని కలవడంతో ఆయన దిశదశనే మార్చివేసిందన్నారు. ఆయన జీవితం ఈ తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన స్మారక సంస్థ జిల్లా కన్వీనర్ పున్న అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు మహానీయుల, జాతినేతల జీవిత చరిత్రను తెలుసుకోవాలని కోరారు. అనంతరం వెంకయ్య జీవిత విశేషాలపై నిర్వహించిన వ్యాసరచన, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయరావు, విజిత, గజవెల్లి నర్సయ్య, డేవిడ్‌రాజు, కడియంసోమన్న, ఆంజనేయులు, యాదమ్మ, ఉషశ్రీ, నళిని పాల్గొన్నారు.

27, 28తేదీల్లో కేవీపీఎస్ జాతీయ స్థాయి సమావేశాలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

గొల్లగూడ: డీఎస్ఎంఎం జాతీయ స్థాయి సమావేశాలు ఈ నెల 27, 28 తేదీల్లో తొలిసారిగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరుగుతున్నాయని, సమావేశాలను జయప్రదం చేయాలని డీఎస్ఎంఎం అనుబంధ జిల్లా స్థాయి సంఘం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున కోరారు. సీపీఎం జిల్లా కార్యాలయం- దొడ్డి కొమరయ్య భవన్‌లో బుధవారం సంఘం సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షత వహించారు. సమావేశాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన దళితులకు మూడెకరాల భూమి, డీబీఆర్ ఇళ్ళు పథకాలను అమలు చేయాల్సిందిగా కోరారు. దళితులపైన రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, గో సంరక్షణ పేర జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలుకు నిధులు కేటాయించినా ఖర్చు చేయక పోవడం అన్యాయమని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల విషయంలో సెలక్టర్ల జాబితాలను పంపని ఎంపీడీఓలను సస్పెండ్ చేయాలని కోరారు. సమావేశంలో కేవీపీఎస్ ఉపాధ్యక్షులు రెమిడాల పరశురాములు, జిట్ట నగేష్, సహాయ కార్యదర్శి గాదె నరసింహ.. ద్గైదా శ్రీను, నల్లా రామస్వామి, గందమళ్ళ రాములు, కుమ్మరి శంకర్, దుబ్బ పరమేష్, మల్లయ్య, బొల్లు రవీందర్, పెరిక విజయ్‌కుమార్, రమణయ్య, కందుల విజయ్‌కుమార్, ఆకారపు రాములు, బొంగరాల వెంకన్న, అయోధ్య పాల్గొన్నారు.

'విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి'

నల్లగొండ టౌన్: ప్రవేటు పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని ఆరికట్టాలని ఈ నెల 5న చెపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్ గౌడ్ పిలుపు నిచ్చారు. బుధవారం సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దొపిడీని ఆరికట్టాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవేటు పాఠశాలలను నిర్వహిస్తున్నారని, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. విద్యాహక్కు చట్టాన్ని విధిగా అమలు చేసి ప్రవేటు పాఠవాలల్లో తల్లి దండ్రు కమిటీలను వేయాలన్నారు. విలేకరుల సమావేశంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోగాకు రవి, కార్యదర్శి రాజు, మధు, శ్రీకాంత్, స్వామి పాల్గొన్నారు.

నీటి సమాచారం

ఉదయం: హైదరాబాద్ రోడ్, సూర్యనగర్ కాలనీ, ఎస్ఎల్ఎన్ఎస్ కాల నీ, విద్యుత్ కాలనీ, వీటీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, మాన్యం చల్క, హైదర్‌ఖాన్ గూడ, ఆనంద్ నగర్, మారుతి నగర్, చైతన్యపురి కాలనీ, శాస్త్రి నగర్, కనకదుర్గ కాలనీ, నీ లగిరి కాలనీ, రెడ్డి కాలనీ, రాక్ హిల్స్ కాలనీ.

సాయంత్రం: రామగిరి, బోయవాడ, వి ద్యుత్ నగర్, ఆండాళ్ వీధి, శ్రీనివాస కాలనీ, గొ ల్లగూడ, మునిసిపల్ క్వార్టర్స్, గ్రీన్‌ల్యాండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, శ్రీరాం నగర్, సిద్ధార్థ కాలనీ, రహమాన్ భాగ్, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 60, దొండకాయ 40, వంకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 60, క్యాప్సికం 60, గోకరకాయ 60, మిర్చి 100, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 100, ఉల్లిగడ్డ 15.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684),
ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు.
08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి
(08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - గౌతమ్‌నంద
పీవీఎన్ - పటేల్

ఆంధ్రజ్యోతి * నాగార్జునసాగర్
4
jyothimiryalguda@gmail.com
గురువారం 3 ఆగస్టు 2017

నాయిబ్రాహ్మణ సంఘం పట్టణ కమిటీ ఎన్నిక



హాలియా: హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో నాయిబ్రాహ్మణ సంఘం పట్టణ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా లింగంపల్లి శంకరయ్య, అధ్యక్షుడిగా సురభి శేఖర్, ఉపాధ్యక్షుడిగా పేరూరి శ్రీనివాస్, కార్యదర్శిగా పేరూరి కోటయ్యలను ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు నాగేళ్ల నరేందర్, మండల అధ్యక్షుడు సురభి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సురభి కృష్ణయ్య, లింగంపల్లి వెంకన్న, నాగేళ్ల లింగయ్య, సురభి కృష్ణయ్య, సురభి వెంకన్న, పేరూరి గోవింద్, రేకులారపు యాదగిరి, వెంకన్న, లింగంపల్లి శ్రీరంగం, ఆంజనేయులు, లింగమయ్య, సురభి వెంకటేశ్వర్లు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ హౌస్

వృథాగా ఫిల్టర్ హౌస్‌లు

● ప్రజాధనం వ్యర్థం ● పునరుద్ధరించాలంటున్న స్థానికులు ● హిల్‌కాలనీలో తరచూ తాగు నీటి సమస్యలు

నాగార్జునసాగర్: సాగర్ హిల్‌కాలనీలో నిర్మించిన ఫిల్టర్ హౌస్‌లు నిరుపయోగంగా ఉండడంతో స్థానికులు మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్యాం నిర్మాణ సమయంలో 1962వ సంవత్సరంలో కృష్ణానదీ తీరంలో రూ.3లక్ష ల వ్యయంతో ఫిల్టర్‌హౌస్‌ను నిర్మించారు. నది నుంచి వచ్చిన నీటిని ఫిల్టర్ చేసి హిల్‌కాలనీ, ఫైలాన్ కాలనీ వాసులకు మంచినీటిని సరఫరా చేసేవారు. ఆ తర్వాత దాని నిర్వహణను పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. దీంతో 2005లో హిల్ కాలనీలో ఆ ఫిల్టర్ హౌస్ పక్కనే రూ.39.42 లక్షల వ్యయంతో మరో ఫిల్టర్ హౌస్‌ను నిర్మించి వదిలేశారు. కేవలం కాంట్రాక్టర్‌లకు కాసులు కురిపించడానికి మాత్రమే ఈ ఫిల్టర్ హౌస్ నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కాలనీలో నివాస గృహాలకు మంచినీటిని సరఫరా చేయాడానికి ఫైలాన్ కాలనీలో 2014లో రూ.50 లక్షల వ్యయంతో మరో ఫిల్టర్ హౌస్‌ను నిర్మించారు. ప్రస్తుతం ఆ ఫిల్టర్ హౌస్‌నుంచి రెండు కాలనీలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఫైలాన్ కాలనీలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే హిల్‌కాలనీకి కూడా మంచి నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటుల వద్ద నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. హిల్‌కాలనీలో ఫిల్టర్ హౌస్‌లు వృథాగా ఉండడంతో తాగునీటికి కాలనీ వాసులు తంటాలు పడుతున్నారు. అధికారులు స్పందించి హిల్‌కాలనీలో ఫిల్టర్ హౌస్‌లను పునరుద్ధరించి మంచినీటి సమస్యను తీర్చాలని పలువు రు స్థానికులు, మహిళలు కోరుతున్నారు.

ఫిల్టర్ హౌజ్‌లను పునరుద్ధరించాలి



లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఫిల్టర్ హౌజ్‌లు ప్రస్తుతం వృథాగా ఉన్నాయి. వీటిని పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకు వస్తే తాగునీటి సమస్యలు తీరుతాయి.

- చర్క యాదగిరి, హిల్‌కాలనీ

శిథిలావస్థలో ఉన్న ఫిల్టర్ హౌస్‌లను తొలగించాలి



హిల్‌కాలనీలో డ్యాం నిర్మాణ సమయంలో నిర్మించిన ఫిల్టర్ హౌజ్ శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారింది. పాత దానిని తొలగించి దాని స్థానంలో కొత్త ఫిల్టర్ హౌజ్‌ను నిర్మించాలి.

- కేఎస్ఎస్.రామకృష్ణ, స్థానికుడు

ఇంటర్వ్యూ



ముక్కరాయిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

- జి.రవి, ఎఫ్‌డీవో, నాగార్జునసాగర్

ఆంధ్రజ్యోతి: సాగర్ హిల్‌కాలనీలో దయ్యాల గండి వద్ద ముక్కరాయిని అక్రమంగా తరలించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎఫ్‌డీవో: ముక్కరాయిని అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: జంతువుల సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎఫ్‌డీవో: అటవీ జంతువుల సంరక్షణకు సోలార్ విద్యుత్ ద్వారా మోటార్లు వేసి తాగునీటి తొట్లను నింపుతాం. గట్టుపై జింకల మేత కోసం గడ్డిని పెంచుతాం.

ఆంధ్రజ్యోతి: అటవీ సంపదను రక్షించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎఫ్‌డీవో: సిబ్బందితో నదిలో అటవీశాఖ లాంచీ ద్వారా, అడవిలో వాహనాల ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయిందా?

ఎఫ్‌డీవో: 80 శాతం పూర్తయింది. వర్షాలు రాక ప్రస్తుతం నిలిపి వేశాం. మరల వర్షాలు రాగానే ఈ నెలలో ప్రారంభిస్తాం.

● నాగార్జునసాగర్

వేంపాడ్ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

నిడమనూరు: మండల పరిధిలోని వేంపాడ్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నారబోయిన రమణను విధుల నుంచి తొలగిస్తూ డీఆర్‌డీఏ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కూలీలకు పనులు కల్పించడం లేరని, అవినీతికి పాల్పడుతున్నారని కొంత కాలంగా గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఆమెపై ఆరోపణలు చేస్తున్నారు. సామాజిక తనిఖీలో సైతం కూలీలు ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. ఆమెను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల జిల్లా కేంద్రంలో గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయయాన్ని ముట్టడించి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫీల్డు అసిస్టెంట్‌పై ఫిర్యాదులు రావడంతో స్పందించిన ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఏపీడీ జగదీశ్వర్‌రెడ్డి విచారణ చేసి అధికారులకు నివేదిక అందజేయడంతో ఆమెను సస్పెండ్ చేస్తూ డీఆర్‌డీఏ పీడీ అంజయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

ఖేల్ రత్న పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

త్రిపురారం: దీన్‌దయాళ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 4 నుంచి నల్లగొండలోని నాగార్జున కళాశాలలో భారతీయ జనతా పార్టీ నిర్వహించే ఖేల్ భారత్ పోస్టర్‌ను స్థానికంగా బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధాంతి కృష్ణ మాట్లాడుతూ కబడ్డీ పోటీలకు అధిక సంఖ్యలో హజరై విజయ వంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పడి శల సోమశేఖర్, బీజేవైఎమ్ మండల అధ్యక్షుడు కటకం మల్లిఖార్జున్, నాయకులు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, నర్సింహ, మల్లయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఏపీవో గోపాల్‌రెడ్డి

పెద్దవూర: ఉపాధి హామీ కూలీలు బ్యాంకు ఖాతాలకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని ఏపీవో గోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్‌అసిస్టెంట్లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అక్టోబర్ నుంచి నేరుగా కూలీల అకౌంట్లలో డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై గ్రామాల్లో ఈజీఎస్ సిబ్బంది కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పావని, ఫీల్డు అసిస్టెంట్లు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరం: డిప్యుటీ డీఎమ్‌హెచ్‌వో

హాలియా: తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని, పుట్టిన నాటి నుంచి ఆరు నెలల వరకు ప్రతి తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వాలని డిప్యూటీ డీఎమ్‌హెచ్‌వో కృష్ణకుమారి అన్నారు. హాలియా రైతుమిత్ర భవనంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిపాల వారోత్సవాలను ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, కమ్యూనిటీ అధికారులు గర్భిణీలకు సలహాలు అందజేయాలని సూచించారు. అనంతరం రెబెల్లా గురించి అవగాహన కల్పించారు. సీడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ అల్లి నాగమణిపెద్దిరాజు, నాట్కో ప్రతినిధులు జనార్ధన్, శంకర్, సూపర్‌వైజర్లు నిర్మల, నాగమణి, రాధిక, రజని, లక్ష్మి, రమాదేవి, కతీజా, వెంకాయమ్మ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎమ్‌హెచ్‌వో

చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వాక్సిన్ అందించాలి: ఆర్‌డీవో



హాలియాలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్‌డీవో

హాలియా: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు అందించేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్‌డీవో కిషన్‌రావు అన్నారు. హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించి మీజిల్స్, రూబెల్లా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాక్సిన్ అందేలా చూడాలన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 23వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో హరితహారాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యుటీ డీఎమ్‌హెచ్‌వో కృష్ణకుమారి, వైద్యాధికారి శ్రీనివాస్, తహసీల్దార్‌లు హరికృష్ణ, నాగార్జున్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు జానయ్య, వెంకటాచారి, రఫీఖున్నీసాబేగం, సీడీపీవో పద్మావతి, ఎమ్ఈవోలు తరి రాము, బాలునాయక్, లకుపతినాయక్, ఏపీవోలు వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, గోపాల్‌రెడ్డి, హెచ్ఎంలు జలంధర్‌రెడ్డి, గోపినాయర్, సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూరలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మీజిల్స్ రూబెల్లా టీకాలపై అవ గాహన

పెద్దవూర: మండలంలోని చలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉచితంగా అందించే టీకాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీప్రభ, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 అలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: గౌతమ్‌నందా

గిరిజన రైతులకు ఎరువుల సబ్సిడీ ఇవ్వాలి

పెద్దవూర: గిరిజన రైతులకు ఎరువుల సబ్సిడీ వర్తింపచేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పాల్తీతండా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలన్నారు. రెవెన్యూ రికార్డుల్లో నమోదుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జటావత్ రవినాయక్, రఘునాయక్, గోవిందు, కృష్ణానాయక్, రాందాస్, లాలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

సీఎం సహాయనిధి పేదలకు వరం: జడ్పీచైర్మన్

దేవరకొండ: సీఎం సహాయనిధి పేదలకు వరమని జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండలో పీఏపల్లి మండలానికి చెందిన సాయి అజీత్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 15 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు హనుమంతు వెంకటేష్‌గౌడ్, సిరాజ్‌ఖాన్, నగరపంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్, అమర్ పాల్గొన్నారు.

చెత్తగా సేకరణ

- గృహాల్లో పేరుకుపోతున్న వ్యర్థపదార్థాలు
- కాలనీల్లో 15 రోజులకు ఒక్కసారే సేకరణ
- ఇబ్బందులు పడుతున్న గృహిణులు

దేవరకొండ టౌన్: దేవరకొండ నగరపంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణ మున్నాళ్ల ముచ్చటగా మారింది. పట్టణంలోని 20 వార్డుల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరణకు 2017 జూన్‌లో చెత్త 4 ఆటోరిక్షాలను ప్రభుత్వం కేటాయించింది. కానీ ఆటోలు ప్రధాన రహదారుల్లో ఉన్న చెత్తను తరలించడానికే పరిమితమయ్యాయి. ప్రతి రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం పలు కాలనీల్లో చెత్తను నగరపంచాయితి సిబ్బంది సేకరించేవారు. రిక్షాబండ్లలో తడి, పొడి చెత్త విభాగాలు ఏర్పాటు చేశారు. చెత్తను వీధుల్లో పారపోయకూడదని, ఇంటింటికి వచ్చే సిబ్బందికి చెత్తను అందించాలని అధికారులు ఆర్భాటంగా సాగించిన ప్రచారం కొన్ని రోజులకే ముగిసిపోయింది. నేడు పట్టణంలో 15 వేలకుపైగా గృహాలు ఉన్నాయి. సుమారు 40 వేల మంది జనాభా పట్టణంలో నివసిస్తున్నారు. రోజు తప్పించి రోజైనా కాలనీలోకి చెత్త బండ్లు రాకుండా... వారం, పదిహేను రోజులకు ఒక్కసారే దర్శనమిస్తున్నాయి. చెత్తబండ్లు రాకపోవడంతో మహిళలు చెత్తను బయటపడేసే పరిస్థితిలేకపోవడం, సిబ్బంది రోజు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. ఉన్న చెత్త రిక్షాబండ్లు మరమ్మతులకు గురికావడం, పారిశుధ్య సిబ్బంది సరిపడా లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని పాలకవర్గం పేర్కొంటున్నారు. ప్రతి కాలనీలోకి ప్రతి రోజు చెత్త బండ్లు వచ్చి చెత్తను సేకరించే విధంగా చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ప్రతి రోజూ చెత్తను సేకరించాలి



వారం, పది రోజులకు ఒక్కసారి కూడా చెత్త బండ్లు కాలనీల్లోకి రావడం లేదు. నగరపంచాయతీ సిబ్బంది ప్రతి రోజూ ఇంటింటి నుంచి చెత్త సేకరించాలి. అదనపు రిక్షాబండ్లను ఏర్పాటు, సిబ్బందిని పెంచి పట్టణంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలి.

- శంకర్‌నాయక్, దేవరకొండ



చెత్త సేకరణ రిక్షాబండి

ఇంటర్వ్యూ



శిశువుకు ముర్రుపాలు పట్టాలి

● సక్కుబాయి, సీడీపీవో

ఆంధ్రజ్యోతి: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింతలకు ఎలాంటి సూచనలు చేస్తున్నారు.

సీడీపీవో: పుట్టిన శిశువులకు తల్లి ముర్రుపాలు పట్టాలి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: గర్భిణులకు, బాలింతలకు ఎలాంటి ఆహారం అందిస్తున్నారు?

సీడీపీవో: అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాఆహారం అందచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: అంగన్‌వాడీ కేంద్రాల్లో నాసిరకం కోడిగుడ్లు అందజేస్తున్నారన్న ఫిర్యాదు ఏమిటి?

సీడీపీవో: కొన్నిచోట్ల నాసిరకం కోడిగుడ్లు వచ్చాయని ఫిర్యాదులు అందాయి. గుడ్లను పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్నాం. నాసిరకం కోడిగుడ్లు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- దేవరకొండ టౌన్

భూ రికార్డులపై అవగాహన ఉండాలి: ఆర్డీవో

నేరేడుగొమ్ము: భూ రికార్డులపై పూర్తిస్థాయిలో వీఆర్వోలకు అవగాహన ఉండాలని ఆర్డీవో లింగ్యానాయక్ అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వీఆర్వోల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రికార్డులలో తప్పులు ఉంటే సరిచేయాలన్నారు. భూముల వివరాలను కంప్యూటర్‌లలో పొందుపరచాలని అన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి కంచె ఏర్పాటుచేసి రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన కోరారు. సమావేశంలో తహసీల్దార్ శంకర్, ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వోలు పాల్గొన్నారు.

అదనపు వసూళ్లపై ఆర్డీవోకు ఫిర్యాదు

దేవరకొండ టౌన్: దేవరకొండ పట్టణంలోని గ్యాస్ ఏజెన్సీ అదనపు వసూళ్ల చేస్తుందని మాజీ కౌన్సిలర్ బిజిలి లింగయ్య బుధవారం ఆర్డీవో లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గ్యాస్ బుక్ చేసుకున్నవారు రూ. 580.50 చెల్లించాలని మేసేజ్ వచ్చినప్పటికి రూ. 650 వసూలు చేస్తున్నారన్నారు. పట్టణంలో ట్రాన్స్‌ఫోర్టు ఛార్జీ లేకున్నా వసూళ్లు చేస్తున్నారు, దేమిటని అడిగితే మీకు దిక్కున్న చోట చెప్పుకోండని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్యాస్ ఏజెన్సీపై విచారణ నిర్వహించి చర్యలు చేపట్టాలని కోరారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: సీఐ



కరపత్రాలు అందజేస్తున్న సీఐ రామకృష్ణ

దేవరకొండ టౌన్: ఆకతాయిల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ సీఐ రామకృష్ణ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని గురుకుల మోడల్‌పాఠశాలలో జనమైత్రి, రక్షిత షీటీం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరాటే, ఇతర క్రీడలలో విద్యార్థినిలు రాణించాలని, తమనుతాము రక్షించుకునే విధంగా తయారు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆకతాయిలను ప్రతిఘటించే నైపుణ్యాలను వారికి నేర్పించారు. అనంతరం సమాచారంతో కూడిన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలస్వామితోపాటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'



బీజేపీలో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

చింతపల్లి: ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని సికింద్రాబాద్ డివిజన్ రైల్వే బోర్డు మెంబర్, బీజేపీ జిల్లా నాయకులు చనమోని రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు ప్రజలను, రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం వారి సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి మూడేళ్లుగా రూ.లక్ష కోట్ల నిధులు ఇస్తే, ఆనిధులతో టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి తామే నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కుడపు రామకృష్ణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సముద్రాల నగేష్, అసెంబ్లీ కన్వీనర్ శివార్ల రమేష్‌యాదవ్, బొడ్డు మహేష్‌గౌడ్, గొడుగు శ్రీనివాస్, వెన్నం శేఖర్, చెన్నయ్య యాదవ్, కుంభం శ్రీనివా స్‌రెడ్డి, ఎం.వెంకట రమణ, వందనపు ఆంజనేయులు, నల్లశంకర్, సైదులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని తిరుమాలపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలకు చెందిన వ్యక్తులు బుధవారం బీజేపీ జిల్లా నాయకులు చనమోనిరాములు, కుక్కుడపు రామకృష్ణల సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో జోగు వెంకటేష్, జి.రామాంజనేయులు, కిషన్, జానకిరాములు, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

డిండి: మండలంలోని ఖానాపూర్ బీసీ సంక్షేమ సంఘం కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాగిపని దామోదరచారి, ఉపాధ్యక్షుడిగా నూతనకంటి నారాయణ, కార్యదర్శిగా మాడ్గుల శ్రీనివాసులు, కోశాధికారిగా అనపటి వెంకటయ్యతోపాటు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ద్రోణాచారి, కార్యదర్శి గోపాల్ హాజరయ్యారు.

ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

చందంపేట: మానవాలి మనుగడకు ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీవవైవిధ్య మండలి జిల్లా కోఆర్డీనేటర్ రమావతు శ్రావన్‌కుమార్ అన్నారు. బుధవారం పోలేపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో రాష్ట్ర జీవవైవిధ్య మండలి వారి సహకారంతో స్థానిక కమిటీ ఆధ్వర్యంలో గ్రీన్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ తయారు చేసిన ప్రజాజీవ వైవిధ్య రిజిస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావతు గోప్యానాయక్, గ్రీన్‌క్రాస్ కార్యదర్శి గోపాలకృష్ణ, వీఆర్వోలు శ్రీనివాస్ రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కమిటీ సభ్యులు మమత, పద్మ, శివ, గోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.



జీవ వైవిధ్య రిజిస్టర్‌ను ప్రారంభిస్తున్న శ్రావణ్‌కుమార్

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - ఫిదా
శ్రీవెంకటేశ్వర - గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

జులై 29 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు పెద్దఅడిశర్లపల్లిలో గురువారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా భిక్షమాచారి

కనగల్: మండలంలోని జీయడవల్లి గ్రామాని చెందిన పోలోజు భిక్షమాచారి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ మేరకు నల్లగొండలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి భిక్షమాచారికి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భిక్షమాచారి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

24గంటల విద్యుత్‌పై వాడివేడి చర్చ

● అధికారుల తీరుపై జడ్పీటీసీ ఆగ్రహం
● మండల సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు

కనగల్: మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. సభ్యులు పలు అంశాలపై చర్చించి సమావేశంలో తీర్మానాలు చేశారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ బదులు రెండు విడతలుగా 12 గంటల సరఫరా చేయాలని, జీయవడల్లి, కనగల్ మైల సముద్రం తాగు నీటి చెరువులకు ఏఎమ్మార్పీ నీటి విడుదల, కనగల్‌లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులకు రెండు గదుల ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం, ఆర్అండ్‌బీ, వ్యవసాయ భూములకు వెళ్లే దారులను ఆక్రమించిన వారికి నోటీసులు పంపాలని సభ్యులు తీర్మానించారు. మొదటగా విద్యుత్ శాఖపై చర్చ కొనసాగింది. మంచినీళ్లబావి గ్రామంలో 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని త్వరలో పనులు ప్రారంభమవుతాయని విద్యుత్ ఏఈ శంకరయ్య వివరించారు. ఈ క్రమంలో పలువురు సభ్యులు విద్యుత్ నిర్వహణ గ్రామాల్లో అస్తవ్యస్తంగా తయరైందని పలు చోట్ల కరెంటు తీగలు ప్రమాదకర స్థాయిలో కిందికి జారాయని వివరించారు. పలుమార్లు విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకపోయినా పట్టించుకోవడం లేదన్నారు. కాగా విద్యుత్ అధికారులు ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకొని వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తుండటంతో మండలంలోని వివిధ గ్రామాల్లో మోటర్లు కాలి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటలకు బదులు 12 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తే రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. 24 గంటల విద్యుత్ ప్రచారం కోసం బాగానే ఉందని అయితే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. కనగల్ మైల సముద్రం, జీ యడవల్లి చెరువులకు నీటిని విడుదల చేసి తాగు, సాగు నీటి అవసరాలను తీర్చాలన్నారు. ఆయా చెరువుల కింద తూముల లీకేజీ నీటితో వందల ఎకరాల్లో ఇప్పటికే రైతులు నారు మళ్లు పోశారని వివరించారు. ఇకనైనా చెరువు తూములకు మరమ్మతులు చేసి చెరువు నిర్వహణ బాధ్యతలను సక్రమంగా చేపట్టాలని సూచించారు. అధికారుల సమన్వయ లోపంతోనే రెండు చెరువులు ఎండాయని సదరు అదికారులను నిలదీశారు. ఇదిలా ఉంటే పలు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యత లేని కుళ్లిపోయిన గుడ్లను సరఫరా చేస్తున్నారని సర్వసభ్య సమావేశనాకి సైతం సదరు శాఖకు చెందిన పై అధికారులు రాకుండా కింది స్థాయి సిబ్బందిని పంపించడంపై పలువురు సభ్యులు మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర విషయాలపై శ్రద్ధ చూపుతూ పిల్లలకు పాఠాలు చెప్పడం లేదని సర్పంచ్ గోగు యాదయ్య ఆరోపించారు. పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ యాదయ్య అన్నారు.

ఎంఈవో నోముల యాదగిరి స్పందిస్తూ విధులు నిర్వహించని, మధ్యాహ్న బోజనం నాణ్యత పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని సభ్యులకు హామీ ఇచ్చారు. ఐకేపీ కేంద్రాల కమీషన్‌ను మండల సమాఖ్యకు కాకుండా నేరుగా ఐకేపీ నిర్వాహకులకు అందజేయాలని, మహిళా సంఘాలకు బకాయిలు పడ్డ వడ్డీ డబ్బులను అధికారులు తక్షణమే విడుదల చేయాలని పగిడిమర్రి సర్పంచ్ జగా ల్ రెడ్డి సమావేశం దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భారత వెంకటేశం, ఎంపీడీవో భాస్కర్ గౌడ్, తాహసీల్దార్ కృష్ణయ్య, ఫారెస్ట్ ఎస్సై నాగయ్య, పీహెచ్‌సీ డాక్టర్ ప్రజ్ఞారెడ్డి, ఈవోఆర్డి పార్థసారథి, ఎంసీవో వెంకన్న, ఏఈలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

విద్యుత్ తీగలు తగిలి మహిళకు గాయాలు

మాడ్గులపల్లి: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక మహిళ విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం మాడ్గులపల్లి మండల ఆవాస గ్రామమైన చిన్న గూడెంలో చోటు చేసుకుంది. ఆ మహిళ భర్త కొమ్ము శంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఇంటి పై నుంచి 33కెవి ప్రధాన విద్యుత్ లైన్ విద్యుత్ సరఫరా నిత్యం జరుగుతుంది. రోజూ మాదిరిగానే కొమ్ము మమత బట్టలు ఉతికి మిద్దెమీద ఆరవేసింది. వాటిని తీసే సమయంలో ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురైంది. వెంటనే గమనించిన స్థానికులు ఆమెను చికిత్స కోసం మిర్యాలగూడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

కడుపు నొప్పి భరించలేక వ్యక్తి మృతి

మాడ్గులపల్లి: కడుపునొప్పి భరించలేక వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని పెద్దదేవులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన కొండేటి మట్టయ్య(55) కడుపునొప్పి రావటంతో తటుకోలేక ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ గౌడ్ తెలిపారు.

ఎస్సీలకు సబ్సిడీ రుణమివ్వాలి

అక్కెనపల్లి (నార్కట్‌పల్లి): ఎస్సీ రుణప్రణాళిక కింద ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తుదారుల అర్హతలను బట్టి అందరికీ సబ్సిడీ రుణం మంజూరు చేయాలని అక్కెనపల్లి మాజీ ఎంపీటీసీ కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 2017-18 వార్షిక రుణ ప్రణాళికలో మొత్తం 4666 యూనిట్లు కు గాను 2704 ధరఖాస్తులు వచ్చిన దృష్ట్యా యూనిట్ల కేటాయింపు ప్రాతిపదికన కాకుండా అందరికి సబ్సిడీ రుణాలను అందజేయాలని కోరారు.

మహిళా స్వావలంబనతోనే ఆర్థికాభివృద్ధి

కట్టంగూర్: మహిళల స్వావలంబనతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ కొండా లింగస్వామి, జడ్పీటీసీ మాద యాదగిరి అన్నారు. కట్టంగూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన మహిళా సమాఖ్య మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మండలంలో రూ.5 కోట్ల స్త్రీ నిధి రుణాలున్నాయని, వాటిని మహిళా సంఘాలు ఉపయోగించుకోవాలన్నారు.

ప్రతి సంఘానికి బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.5 లక్షల రుణాలు ఇస్తుందన్నారు. అనంతరం మహిళా సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, ఏపీఎం వినోద, ఏసీ వెంకటేశ్వర్లు, సీసీలు శంకర్, విజయకుమారి, శారద, వెంకన్న, ఇందిర, శాంతి, మంగ పాల్గొన్నారు.

మిషన్ కాకతీయతో చెరువులకు మహర్దశ



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కనగల్: మిషన్ కాకతీయ పథకం అమలుతో చెరువులకు మహర్దశ చేకూరుతుందని తుర్కపల్లి ఎంపీటీసీ నాగరాజు, సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్ అన్నారు. మూడో విడత కాకతీయ పథకం కింద రూ.10 లక్షల నిధులతో చేపట్టే హైదలాపురం గ్రామ మర్రికుంట చెరువు కుంట పనులను అధికారులతో కలిసి బుధవారం వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చెరువులను నిర్లక్ష్యం చేశాయని వివరించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కాకతీయ పథకం చెరువులకు వరంగా మారిందన్నారు. అబివృద్ధి పనులతో చెరువులు పూర్వ వైభవాన్ని పొందుతాయని వివరించారు. ఇరిగేషన్ జేఈ కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు చెరువు పూడిక మట్టిని తమ పొలాలకు తరలించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగులవంచ శంకర్‌రావ్, టీఆర్ఎస్ నేత గోన రామారావ్, వార్డు సభ్యులు మాదాసు రాములు, ఆదిమళ్ల వెంకటయ్య, ఎఫ్ఏ వెంకన్న పాల్గొన్నారు.

ఆర్బిట్రేషన్ శిక్షణ శిబిరంలో ప్రతిభచాటిన రాపోలు



భాస్కర్‌కు మెరిట్ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న కేంద్రమంత్రి దత్తాత్రేయ

మిర్యాలగూడ అర్బన్ : ఢిల్లీకి చెందిన అసోఛామ్ స్వచ్ఛంధసంస్థ ఆర్బిట్రేషన్(మధ్యవర్తితత్వం) అంశంపై హైదరాబాద్‌లోని హోటల్‌తాజ్‌లో లాసెనెట్ సౌజన్యంతో రెండురోజులుగా నిర్వహించిన అంతర్జాతీయ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి వేములపల్లి మాజీ ఎంపీపీ, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ హాజరైన మధ్యవర్తితత్వం అంశంపై ప్రసగించి పలు సూచనలు, సలహాలు చేశారు. రెండురోజులపాటు జరిగిన శిక్షణ శిబిరంలో చురుకైన పాత్రపోషించిన రాపోలు భాస్కర్‌కు మెరిట్ సర్టిఫికెట్‌ను శిబిరం నిర్వాహణ సంస్థ జారీచేసింది. కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా బుధవారం మెరిట్ సర్టిఫికెట్‌ను అందుకున్నట్లు ఆయన తెలిపారు.

వసతిగృహ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వ సంక్షేమవసతి గృహాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ఇండిపెండెంట్ ఆల్‌వర్కర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జి ల్లా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన వి లేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో ఐదేళ్లకు పైబడి విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత క ల్పించాలని కోరారు. సమావేశంలో పి.ఉదయ్‌కుమార్, శేఖర్, సంపత్, కోటేష్, ప్రవీన్, సంజీవ్, నాగార్జున, సతీష్ పాల్గొన్నారు.

శాశ్వత వార్డెన్‌ను నియమించాలి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఆనంద నిలయానికి శాశ్వత వార్డెన్‌ను నియమించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడి జీడయ్య యాదవ్ బుధవారం మాట్లాడుతూ ఆనందనిలయం హాస్టల్‌కు ఇన్‌చార్జి వార్డెన్ ని యమించడంతో పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు. ఒకే వార్డెన్ రెండు హాస్టళ్లను నిర్వహించాల్సిన పరిస్థితిలో ఏ హాస్టల్‌కు న్యాయం చేయలేకపోతున్నాడని, శా శ్వత వార్డెన్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిద్దునాయక్, సన్ని, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

బండల కార్మికుల బంద్



ధర్నా చేస్తున్న మార్బుల్ కార్మికులు

నల్లగొండ టౌన్: పట్టణ కార్మికుల మార్బల్ బండల కార్మికుల బంద్ బుధవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. రేట్ల పెంపు కోసం బండల, పాలిష్, మిషన్ మేస్త్రీలందరు కలిసి బంద్‌కు దిగారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు దేవయ్య, విజయ్‌కుమార్, మున్ని ఆనంద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని నర్సింగ్‌భట్ల గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ కార్యక్రమానికి బుధవారం స్థానికంగా శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎండి జాకీరా తాజుద్దీన్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మగోని సైదులు, పద్మశాలి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు జెల్లా యాదయ్య, వార్డు మెంబర్లు బొమ్మగోని సత్యనారాయణ, మాదగోని సత్యనారాయణ, రాసమళ్ళ వెంకన్న, నాగిళ్ళ కృష్ణయ్య, కందుల ఈదయ్య, వనం వెంకటాద్రి, జెల్లా నరసింహ, కాసాని లింగస్వామిగౌడ్, పోలేపల్లి ఝాన్సీ, బొల్లేపల్లి సాలయ్య, బీసం అంజయ్య పాల్గొన్నారు.

శాపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్‌పై కేసు

నార్కట్‌పల్లి: భూ వివాదం నేపథ్యంలో తీవ్రంగా దుర్భాషలాడి దాడికి యత్నించిన శాపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు మరి కొంతమందిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కే.గోవర్ధన్ తెలిపారు. శాపల్లికి చెందిన పజ్జూరి దామోదర్‌రెడ్డికి సోదరుడు యాదగిరిరెడ్డికి కలిపి సర్వే నెంబర్ 199, 155ల ఉన్న 3 ఎకరాల భూమిలో సేద్యం చేస్తుండగా ఇదే గ్రామానికి చెందిన పజ్జూరి వెంకట్‌రెడ్డి, కరుణమ్మ, గోలి వెంకట్‌రెడ్డి తదితర వ్యక్తులు సర్పంచ్ స్వామి, ఉపసర్పంచ్ వెంకన్నలతో కలిసి వచ్చి భూమి వదిలి వెళ్లిపోవాలని బెదిరించారని దామోదర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ వివరించారు.

రెండోరోజు కొనసాగిన రిలే దీక్షలు

మిర్యాలగూడ అర్బన్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలేనిరహార దీక్షలో బీహెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలేదీక్షలు బుధవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ దైద సత్యం మాదిగ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గంలోని ఉపకులాలకు సామాజిక న్యాయం దక్కాలంటే వర్గీకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐక్యకులాల వేదిక చైర్మన్ డాక్టర్ జాడి రాజు, బుడిగ జంగాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమెల పద్మయ్య, జిల్లా నాయకుడు రమణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తలకొప్పుల సైదులు, పర్వతం, రాములు, వెంకటరత్నం, విజయ్, శ్రీనివాస్, జానయ్య, శ్రీనివాస్, ప్రభాకర్, భిక్షం, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

దేశ్యానాయక్, తహసీల్దార్

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇసుక రవాణాకు అనుమతి ఇస్తున్నారా...?

తహసీల్దార్: మండల పరిధిలోని గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలకు, ప్రభుత్వ నిబంధనల మేరకు మెట్రిక్‌టన్నుకు రూ.150 చొప్పున, ట్రాక్టర్‌కు 450రూపాయలను, రూ.120 చాలన, జేసీ నల్లగొండ పేరున రూ.330డీడీ రూపంలో తీసి ట్రాక్టర్ కాగితలు, డ్రైవింగ్‌లైసెన్స్‌తో కార్యాలమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక అనుమతి ఇవ్వడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ఇతర మండలాలకు అనుమతి ఇస్తున్నారా..?

తహసీల్దార్: ఇతర మండలాల్లోని ప్రభుత్వ పనులకు సంబంధిత అధికారుల అనుమతి పత్రాలతో, ఇతర పనులకు ఆర్డీవో ద్వారా అనుమతితో దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతి ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇసుక రవాణాకు ఏ సమయంలో అనుమతి ఇస్తున్నారు...?

తహసీల్దార్: ఉదయం 8గంటల నుంచి సాయంత్ర 6గంటల వరకు రోజుకు రెండు ట్రిప్పుల ఇసుక రవాణాకు అనుమతి ఇచ్చాం. వేసవి దృష్ట్యా ఒక్క గంట అదనంగా అనుమతి ఇస్తున్నాం.

● వేములపల్లి

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 90, బెండ 30, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ20, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	పటేల్‌సర్
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

ట్రాన్స్‌ఫార్మర్లు..ప్రాణాంతకాలు



శెట్టిపాలెంలో ప్రమాదకరంగా కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

- **కంచెలు లేకుండా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు**
- **పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు**

వేములపల్లి: కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రతిరోజు ఏక్కడో ఓ చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. అయినప్పటికీ అధికారులు మాత్రం ట్రాన్స్‌ఫార్మర్లు రోడ్డు పక్కనే ఏర్పాటు చేస్తుండటంతో పాటు కంచెలు ఏర్పాటు చేయకపోవటంతో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. మండలంలో ఎక్కడ చూసినా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు లేకుండా దర్శనమిస్తున్నాయి. పశువులు, ప్రజలు ఆదమరిచి నడిస్తే అంతే సంగతులు. రోడ్డు ప్రక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చూట్టు కంచెలు ఏర్పటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన ట్రాన్స్‌కో అధికారులు తమకేమీ అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలోస్తున్నాయి. దీంతో అధికంగా నోరులేని మూగజీవాలు, చిన్న పిల్లలు, వాహనదారులు సైతం ప్రమాదాల బారిన పడుతున్నారు. శెట్టిపాలెం పశువైద్యాశాల, ప్రాథమిక పాఠశాల మూలపైన, ఎస్సీ కాలని ప్రధాన వీధి మధ్యలో గల సింగిల్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సల్కునూర్ గ్రామంలో పలు సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇండ్ల పక్కన ఏర్పాటు చేయడంతో ఇండ్లలోని వారు షాక్‌కు గురైన సంఘటనలు లేకపోలేదు. ఇక మండలంలో పోలం గట్ల వెంట ఏర్పాటు చేసి ఒక్క ట్రాన్స్‌ఫార్మర్లకు సంగత చెప్పాల్సిన అవసరమే లేదు ఎక్కడా కూడా ఒక్క కంచె కూడా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పంధించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి



గ్రామంలోని పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె లేక ప్రమాదకరంగా మారాయి. నిత్యం పశువైద్యశాలలకు వైద్యానికి తీసుకువచ్చే పశువులు ట్రాన్స్‌ఫార్మర్ వైపు వెళ్తుండడంతో మృత్యువాత చెందుతాయని ఆందోళన చెందాల్సివస్తుంది. అధికారులు వెంటనే స్పందిచి ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయాలి.

\- పెదమాం వీరస్వామి, శెట్టిపాలెం

గ్యాస్‌సబ్సిడీని కొనసాగించాలి :జూలకంటి

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపేవిధంగా మూడేళ్లుగా చర్యలు తీసుకుంటోంది. తాజాగా పేదలకు నిత్యావసరంగా మారిన ఎల్‌పీజీ గ్యాస్‌పై సబ్సిడీని దశలవారీగా ఎత్తివేయడం సరైంది కాదని, సబ్సిడీని కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత నోట్లరద్దు చేపట్టి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఇటీవల జీఎస్టీ అమలుతో పేదలపై అదనపు భారం పడుతుందన్నారు. కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం సమర్ధిస్తూ పరిపాలన సాగించడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలపక్షమైతే గ్యాస్‌సబ్సిడీ ఎత్తివేత చర్యను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, పోలీస్‌రాజ్య పరిపాలనకు వ్యతిరేకంగా ఆగస్టు 15నుంచి వామపక్షాల ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని జూలకంటి తెలిపారు. సమావేశంలో సీపీఎం నాయకులు డబ్బీకార్ మల్లేష్, మాలి పురుషోత్తంరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, రాంమ్మూర్తి తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

25క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన చింతలూరి కమలమ్మ ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 25క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని వన్‌టౌన్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. కాలనీలో పలువురు నుంచి బియ్యం సేకరించి అక్రమార్జనకు పాల్పడుతున్నట్లుగా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు సీఐ భిక్షపతి తెలిపారు. ఇంట్లో నిల్వఉన్న బియ్యానికి సంబంధించి సదరు మహిళ సరైన ఆధారాలు చూపకపోవడంతో కమలమ్మపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

గొర్రెల యూనిట్ల పరిశీలిన

దామరచర్ల : ఇటీవల గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లను బుధవారం మండలంలోని కల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్‌లో మండల పశువైద్యాధికారి విశ్వేశ్వరరావు పరిశీలించారు. వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను పెంపకందారులకు వివరించారు.



గొర్రెలను పరిశీలిస్తున్న పశువైద్యాధికారి విశ్వేశ్వరరావు

ఆర్బిట్రేషన్ శిక్షణ శిబిరంలో ప్రతిభచాటిన రాపోలు



భాస్కర్‌కు మెరిట్ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న కేంద్రమంత్రి దత్తాత్రేయ

మిర్యాలగూడ అర్బన్ : ఢిల్లీకి చెందిన అసోఛామ్ స్వచ్ఛంధసంస్థ ఆర్బిట్రేషన్(మధ్యవర్తితత్వం) అంశంపై హైదరాబాద్‌లోని హోటల్‌తాజ్‌లో లాసెనెట్ సౌజన్యంతో రెండురోజులుగా నిర్వహించిన అంతర్జాతీయ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి వేములపల్లి మాజీ ఎంపీపీ, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ హాజరైన మధ్యవర్తితత్వం అంశంపై ప్రసగించి పలు సూచనలు, సలహాలు చేశారు. రెండురోజులపాటు జరిగిన శిక్షణ శిబిరంలో చురుకైన పాత్రపోషించిన రాపోలు భాస్కర్‌కు మెరిట్ సర్టిఫికెట్‌ను శిబిరం నిర్వాహణ సంస్థ జారీచేసింది. కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా బుధవారం మెరిట్ సర్టిఫికెట్‌ను అందుకున్నట్లు ఆయన తెలిపారు.

వసతిగృహ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వ సంక్షేమవసతి గృహాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ఇండిపెండెంట్ ఆల్‌వర్కర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో ఐదేళ్లకు పైబడి విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమావేశంలో పి.ఉదయ్‌కుమార్, శేఖర్, సంపత్, కోటేష్, ప్రవీన్, సంజీవ్, నాగార్జున, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత వార్డెన్‌ను నియమించాలి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఆనంద నిలయానికి శాశ్వత వార్డెన్‌ను నియమించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడి జీడయ్య యాదవ్ బుధవారం మాట్లాడుతూ ఆనందనిలయం హాస్టల్‌కు ఇన్‌చార్జి వార్డెన్ నియమించడంతో పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు. ఒకే వార్డెన్ రెండు హాస్టళ్లను నిర్వహించాల్సిన పరిస్థితిలో ఏ హాస్టల్‌కు న్యాయం చేయలేకపోతున్నాడని, శాశ్వత వార్డెన్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిద్దునాయక్, సన్ని, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ కృషి: టీఆర్ఎస్‌వీ

మిర్యాలగూడ టౌన్ : నిరుపేద చిన్నారులకు ఉత్తమవిద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న కృషి అభినందనీయమని టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్ పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు కళాశాలల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్వీ కార్యకర్తలు సంక్షేమ ఫలాలు పేద విద్యార్థులకందేలా కృషి చేయాలని, విద్యార్థులకు సహకారమందించాలని కోరారు. అనంతరం కార్యకర్తలకు సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో చల్లా శ్రీనాథ్, వర్త్య శివ నాయక్, అఖిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు చేస్తున్న టీఆర్ఎస్‌వీ నాయకులు

పంటల విస్తీర్ణం79 శాతం

● ముగిసిన మెట్ట పంటల సాగు
● వరిపై సన్నగిల్లుతున్న ఆశలు
● రికార్డు స్థాయిలో పత్తి

నల్లగొండ: జిల్లాలో ఖరీఫ్ విస్తీర్ణం 79 శాతానికి చేరింది. వరిపై ఆశలు సన్నగిల్లుతుండగా, మెట్ట పంటల సాగు దాదాపు ముగిసింది. ఈ రెండు నెలల కాలంలో ఖరీఫ్‌లో 2లక్షల 51వేల 440 (79 శాతం) హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయి. అందులో పత్తి రికార్డు స్థాయిలో సాగైంది. ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 3లక్షల 19వేల 625హెక్టార్లు కాగా, సాగర్ జలాశయంలో నీరు లేకపోవడంతో వరి విస్తీర్ణం తగ్గింది. దీంతో ఖరీఫ్ విస్తీర్ణం 2,51,440 హెక్టార్ల వద్ద నిలిచింది. వరి 57,567 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం కాగా, ఇప్పటివరకు 23,664 హెక్టార్లలో (41 శాతం) మాత్రమే సాగైంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీ దిగువకు చేరడంతో ఆయకట్టు కింద 30 వేల హెక్టార్లలో సాగు లేకుండా పోయింది. అక్కడక్కడా బోరు బావుల కింద మాత్రమే వరి సాగైంది. జిల్లాలో జొన్నలు 644 హెక్టార్లు, కందులు 5,131, పెసర్లు 1102 హెక్టార్లలో సాగయ్యాయి.



రికార్డు స్థాయిలో పత్తి...

గత ఏడాది కందుల పంట విస్తీర్ణం అధికంగా ఉండగా, ఈసారి రైతులు పత్తి అధికంగా సాగు చేశారు. జిల్లాలో రికార్డు స్థాయిలో పత్తి సాగైంది. 2లక్షల 13వేల 695 హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి 2లక్షల 24వేల 955హెక్టార్ల (106 శాతం)లో పత్తి సాగైంది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం పత్తిపై ఆంక్షలు విధించగా, అధికారులు రైతులపై ఒత్తిడి చేయటంతో కందిని సాగు చేశారు. అయితే కందికి మద్దతు ధర లభించక పోగా పత్తికి అధికంగా మద్దతు ధర వచ్చింది. దీంతో ఈ సారి రైతులు పత్తిని అధికంగా సాగుచేశారు. పత్తికి ఈ సారి మద్దతు ధర ఎలా ఉంటుందో చూడాల్సిందే. పత్రి సాగు, దిగుబడులకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు అధికంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.



ఏ చోట చూసినా పత్తి సాగే..

వరిపై సన్నగిల్లిన ఆశలు

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం డెడ్ స్టోరేజీ దిగువకు చేరింది. శ్రీశైలం నుంచి నీరు విడుదల కావడంలేదు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలానికి కూడా వరద రావడంలేదు. దీంతో సాగర్ ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. 30 వేల హెక్టార్లలో సాగర్ ఆయకట్టులో వరి సేద్యం కావాల్సి ఉంది. కానీ, సాగర్‌లో నీరు లేకపోవడంతో జిల్లా అంతటా ఇప్పటివరకు 23,664 హెక్టార్లలో మాత్రమే వరి సాగైంది. 24 గంటల విద్యుత్ ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటే కనీసం బోరు బావుల కిందైనా వరి అధికంగా సేద్యమయ్యేది. నీళ్లు లేక పోవడంతో వరి నారు ముదురుతోంది. ఆలస్యంగా నాట్లు వేస్తే దిగుబడులు తగ్గే ప్రమాదముంది.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పానగల్: మీ-సేవ సెంటర్లలో నిర్వహిస్తున్న సర్వీసులకు సిటిజన్ చార్టర్ ప్రకారంగా రుసుము తీసుకోవాలని లేని యెడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మీ-సేవ సెంటర్‌లో సిటిజన్ చార్టర్ పట్టికను ఏర్పాటు చేయాలని, దీనిలో పేర్కొన్నట్లుగానే రుసుమును తీసుకోవాలని, అలా కాకుండా అధిక రుసుమును వసూలు చేస్తే ఫిర్యాదు వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు. తహసీల్దార్ల పరిధిలోని మీ-సేవ సెంటర్లలో తనిఖీలు జరిపి నివేదిక సమర్పించాలని కోరారు. త్వరలో కొత్త మీ-సేవ కేంద్రాలు జారీ చేస్తామని, కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్సీ) వారికి, ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో సీఎస్సీని నమోదు చేసుకోవాలని కోరారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

పానగల్: ట్రాన్స్ ఫార్మర్స్ రిపేరింగ్ సెంటర్లలో పని చేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్ నుంచి ర్యాలీ ద్వారా హైదరాబాద్ రోడ్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి సబ్ స్టేషన్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించామని, 30 సంవత్సరాలుగా సంస్థనే నమ్ముకుని పని చేస్తున్నామని, వయసు, చదువుతో సంబంధం లేకుండా పని చేసే ప్రతి ఒక్కరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే కార్యక్రమం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నరసింహ, నగేష్, సైదులు, రామకృష్ణ, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రైవేట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



సభ్యత్వం అందజేస్తున్న ప్రైవేట్ లెక్చరర్లు

పానగల్: అన్ని ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ చుక్కా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ది నల్లగొండ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న లెక్చరర్లకు జీతం, ఎన్టీఎస్సీ, యూజీసీ, ఏఐసీఐల ప్రకారం 12 నెలల జీతం యాజమాన్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాలు పని చేస్తే పీఎఫ్ కట్ చేసి ప్రభుత్వం ద్వారా యాజమాన్యాలకు ఒక జీఓ ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, వెంకటేశం, కృష్ణ, నాగయ్య, మురళి, హైమవతి, స్టాలిన్, శ్రీకాంత్, అరుణ, సునీత, విజయ్‌కుమార్, విద్యారాణి పాల్గొన్నారు.

'కాంట్రాక్టు కార్మికుల విలీనంపై దుష్ప్రచారం తగదు'


● 327 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ముత్తయ్య

నల్లగొంగ టౌన్: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల విలీన ప్రక్రియలో కొందరు కావాలని తమ యూనియన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జి.ముత్తయ్య ఆరోపించారు. ఇలాంటి దుష్పచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమయంలో సీఎం కెసీఆర్ ఇచ్చిన హమీలను నెరవేర్చేందుకు పలు ధఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో విద్యుత్ సంస్థలోని గుర్తిం పు పొందిన 13 కార్మిక సంఘాలతో జేఏసీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు ప్రధానంగా 327 యూనియన్ కృషి ఫలితంగానే అందరి సహకారంతో ఒప్పంద కార్మికుల విలీన ప్రక్రియలో విజయం సాధించామన్నారు. విలీన ప్రక్రియ ప్రారంభం కాగానే గత జూన్ నెలలో ఓ నిరుద్యోగి విలీనానికి వ్యతిరేకంగా కోర్టులో ఫిటిషన్ వేశారని, అయిన ప్పటికీ ప్రభుత్వం విలీన ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ నిరుద్యోగి మరోమారు కోర్టులో ఫిటిషన్ వేశాడన్నారు. అతడికి కాంగ్రెస్ పార్టీకి గానీ, అనుబంధసంఘమైన 327 యూనియన్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. విలీన ఉద్యోగులందరికీ ఓటు హక్కు కల్పించి వచ్చే గుర్తింపు ఎన్నికల్లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.సురేష్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.వి.రావు, సలహాదారు కె.నర్సింహారెడ్డి, నాయకులు ఎం.దశరథరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, రాంమూర్తి, జోసెఫ్, పాండు పాల్గొన్నారు.

సొసైటీల బలోపేతానికి కృషి చేయాలి : ముత్తవరపు

నల్లగొండ: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేయడానికి పాలకవర్గం కృషి చేస్తుందని డీసీసీబీ ఛైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. బుధవారం డీసీసీబీ కార్యాలయంలో మేనేజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 107 సంఘాలను కంప్యూటరీకరణ చేస్తామని పేర్కొన్నారు. రైతులకు విధిగా రుణాలివ్వడంతోపాటు స్వల్ప కాలిక దీర్ఘకాలిక రుణాలను పెద్దఎత్తున ఇస్తామన్నారు. రైతుల సంక్షేమానికి పాలక వర్గం కృషి చేస్తుందని తెలిపారు. సమావేశంలో డీసీసీబీ సీఓ కె.మదన్‌మోహన్, డైరెక్టర్లు పిల్లలమర్రి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, గర్నె కోటేశ్వర్‌రావు, పాశం సంపత్‌రెడ్డి, సజ్జల రవీందర్‌రెడ్డి, హర్యా నాయక్, గోవర్ధన్ పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట



ఇష్టమైన పనిని ఏవరైనా చేస్తారు కానీ గొప్పవారు మాత్రం చేస్తున్న ప్రతి పనిని ఇష్టపడతారు.

– షేక్‌స్పియర్

సమాచారం

జేఏవోగా సురేష్‌కుమార్

నల్లగొండ టౌన్: పదోన్నతిపై విద్యుత్ శాఖలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా (జేఏవో)గా నియమితులైన ఎం.సురేష్‌కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు, గతంలో ఆయన జిల్లా స్టోర్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌కుమార్‌ను 327 రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జి.ముత్తయ్య, నాయకులు కేవీ.రావు, కె.నర్సింహారెడ్డి, జి.రాంమూర్తి, జోసెఫ్, పాండు, హరిప్రసాద్, బొజ్జ మహేష్, శ్రీనియ్య, సందనాగయ్య, శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు క్లాక్ టవర్ సెంటర్‌లో తీజ్ పండగ

పానగల్: క్లాక్ టవర్ సెంటర్‌లో బంజారాలు తీజ్ పండుగను గురువారం నిర్వహిస్తున్నట్లు గిరిజన విద్యార్థి సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధీరావత్ రమేష్ నాయక్, నాయకులు రమావత్ పాండు ఒక ప్రకటనలో తెలిపారు. తీజ్‌ను జాతీయ పండుగగా గుర్తించాలని వారు కోరారు.

యువ మోర్చా ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు రేపు

పానగల్: దీనదయాళ్ శత జయంతి సందర్భంగా జాతీయ స్థాయి ఆదేశాల మేరకు స్థానిక ఎన్జీ కళాశాలలో ఈ నెల 4న కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతెపాక లింగస్వామి పిలుపునిచ్చారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 18 సంవత్సరాల వయసు నుంచి 25 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి, ద్వితీయ బహుమతులుగా రూ.10 వేలు, రూ.7వేలు ఇస్తామని తెలిపారు. వివరాలకు 9985973331, 9441342686, 8341888000 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మురుగు... మరుగయ్యేదెన్నడో?

సూర్యాపేటలో ఎస్టీపీకి జాడ లేని నిధులు

అటకెక్కిన రూ.42 కోట్ల ప్రతిపాదనలు

నల్లగొండ, మిర్యాలగూడల్లో నత్తనడకన

మూడు మునిసిపాలిటీల్లో ఇదీ నాలాల దుస్థితి


పేటలో పూర్తికాని నాలా పనులు


నల్లగొండ శ్రీరాంనగర్ కాలనీలో పరిస్థితి ఇదీ...


మిర్యాలగూడలో వర్షమొస్తే జలమయమే...

(నల్లగొండ)

పట్టణాల్లో పారిశుధ్యం నిర్వహణ, మురుగు కాల్వలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులు అటు ప్రభుత్వానికి ఇటు మునిసిపల్ అధికారులకు పట్టడం లేదు. వర్షాకాలం కావడంతో కొద్దిపాటి వర్షాలకే వీధులు జలమయమవుతున్నాయి. నాలాలు, కాల్వలు ఆక్రమణకు గురవడంతో రోడ్లపైకి మురుగు పొంగి ప్రవహిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో పట్టణాల్లో పరిస్థితి దారుణంగా మారింది. ప్రధానంగా ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేటలో పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పారిశుధ్య సమస్యతో దోమల బెడద తీవ్రమైంది. ఇక క్రిమికీటకాలైతే ఇళ్లల్లోకే వస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. మురికివాడల్లో జనం పరిస్థితి చెప్పనలవిగా ఉంది.

సూర్యాపేటకు ఎస్టీపీ నిధులేవీ?

సూర్యాపేట పట్టణంలో నాలా పనులు తొమ్మిదేళ్లుగా సాగుతున్నాయి. పూర్తిస్థాయిలో ఇక్కడ పనులు నిర్వహించేందుకు సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంటు (ఎస్టీపీ) కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రజారోగ్య శాఖ రూ.42 కోట్లతో రీ ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. పట్టణంలో ప్రధాన నాలా పనులు పూర్తి కాక పోవడంతో వీధుల్లోకే మురుగు నీరు చేరుతోంది. ఇక్కడ ఏడు నాలాలపై బ్రిడ్జిల నిర్మాణాలు, సిమెంటు లైనింగులు, పుల్లారెడ్డి చెరువుపై కట్ట నిర్మాణం, సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంటు కోసం ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి రూ.42 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి అధికారులు తీసుకుపోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శ ఉంది.

నల్లగొండ, మిర్యాలగూడల్లో నత్తనడకన

నల్లగొండ, మిర్యాలగూడల్లో ఎస్టీపీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. టెండర్లు పిలిచి ఏడాదవుతున్నా 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. వర్షాలు భారీగా కురిస్తే మునిసిపాలిటీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కొద్దిపాటి వర్షానికే వీధులన్నీ జలమయమవుతున్నాయి. కొన్ని వీధులైతే చెరువులను తలపిస్తున్నాయి. మిర్యాలగూడలో 2007లో ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రూ.133 కోట్లతో పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తికాలేదు. 2011 మార్చి నాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా, ప్రస్తుతం మందకొడిగా సాగుతున్నాయి. మిర్యాలగూడ పట్టణంలో మరో ప్రధాన సమస్య స్లమ్ వాటర్ డ్రైనేజీ. 2006లో రూ.46కోట్లతో ప్రారంభించిన స్లమ్ వాటర్ డ్రైనేజీ పనులు నేటికీ పూర్తికాలేదు. నల్లగొండ పట్టణంలో మునిసిపల్ అధికారుల ముందు చూపు లేక పోవడంతో పలు కాలనీల్లో ఇళ్లల్లోకే నీరు చేరుతోంది. వరద నీరు, డ్రైనేజీ నీటితో ప్రజలు ఇబ్బందులెదుర్కొంటున్నారు. చిన్న వర్షానికే కాల్వలు పొంగుతున్నాయి. మునిసిపల్ అధికారులు మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి.


చందంపేట కేజీబీవీలో రికార్డులను పరిశీలిస్తున్న శ్రీహరి

కేజీబీవీల్లో విద్యార్థినులకు
నాణ్యమైన విద్య అందించాలి

● ఎస్ఎస్ఏ అదనపు డైరెక్టర్ శ్రీహరి

చందంపేట: కస్తూర్బా విద్యాలయాల్లో బాలికలకు నాణ్యమైన విద్య అందించాలని సర్వశిక్ష అభియాన్ అదనపు డైరెక్టర్ శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ, విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. మెనూ, ఉపాధ్యాయినీలు సమయపాలన పాటించాలన్నారు. ప్రతి రోజు ఒకరు రాత్రివేళలో విద్యార్థినులతోపాటు బస చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తేవాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో వండిన భోజనాన్ని రుచిచూశారు. ఆయన వెంట డీఈవో చంద్రమోహన్, జీసీడీవో అరుణశ్రీ, ఎంఈవో ఈ. సామ్యానాయక్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నీలంబరి తదితరులు ఉన్నారు.

నేరెడుగొమ్ము: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా పాఠశాలను సర్వశిక్ష అభియాన్ అదనపు డైరెక్టర్ శ్రీహరి బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని విద్యార్థినులు ఆయన దృష్టికి తేగా సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డీఈవో చంద్రమోహన్, జీసీడీవో కరుణశ్రీ ఉన్నారు.

నిధులు నిల్... జడ్పీ డల్

ఉత్సవ విగ్రహాలుగా ప్రజాప్రతినిధులు

ప్రజా సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి

మారుమూల ప్రాంతాల్లో కుంటుపడిన అభివృద్ధి

అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం కరువు

మొక్కుబడిగా మారిన సమావేశాలు

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

(నల్లగొండ)

ప్రతి మూడు నెలలకు ఒకమారు జరిగే జిల్లాపరిషత్ సమావేశం మొక్కుబడైంది. స్టాండింగ్ కమిటీ సమావేశాల అనంతరం నిబంధనల మేరకు జడ్పీ సమావేశం నిర్వహించడం తప్ప వీటి వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. కేవలం రూ.3 కోట్ల జనరల్ ఫండ్‌తో జడ్పీ పాలన సాగుతోంది. పాలకవర్గం ఏర్పడి మూడున్నరేళ్లు దాటినా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు లేక ప్రజలకు చేరువ కాలేకపోయింది. జడ్పీటీసీ సభ్యులు వారి పరిధిలోని గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి. సర్పంచ్‌లకు ఉన్న గౌరవం కూడా దక్కడం లేదన్న భావన, నిధులు లేక అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామన్న ఆవేదనను వారు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల విభజనతో కేంద్రం నుంచి అధిక నిధులు వస్తాయని అంతా భావించారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల ఆధారంగానే గుర్తిస్తోంది. గత ఏడాది ప్రత్యేక నిధుల కింద రాష్ట్రానికి కేవలం రూ.35 కోట్లు రాగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు దక్కేది రూ.3.5కోట్ల మేర ఉండగా, అవి కూడా నేటికీ విడుదల కాలేదు.

నిధుల కొరతతో సతమతం

మూడున్నరేళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఏటా జిల్లాకు బీఆర్‌జీఎఫ్ నిధులు రూ.35 కోట్ల మేర వచ్చాయి. ఈ నిధులతో మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేవారు. ప్రస్తుతం ఈ నిధులు విడుదల కావడం లేదు. 14వ ఆర్థిక సంఘం కింద గ్రామ పంచాయతీలకే నేరుగా నిధులు వెళ్తున్నాయి. బీఆర్‌జీఎఫ్ నిధులు జడ్పీకి వస్తే రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, పశువుల ఆస్పత్రులు, పాఠశాలల ప్రహరీలు, మంచినీటి పథకాల మరమ్మతులు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టే వెసులుబాటు ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. బీఆర్‌జీఎఫ్‌తోపాటు ఎస్ఎఫ్‌సీ గ్రాంట్లు, నాన్ సీఆర్ఎఫ్, సీఆర్ఎఫ్ గ్రాంట్లు కూడా లేకుండా పోయాయి. ఈ మూడున్నరేళ్లలో జిల్లాపరిషత్ రూ.350 కోట్ల నిధులను కోల్పోవడంతో జిల్లా అభివృద్ధిపై ప్రభావం పడింది.


ఉత్సవ విగ్రహాలుగా జడ్పీ సభ్యులు

నిధులు లేక జిల్లాపరిషత్‌లో జడ్పీటీసీలు ఉత్సవ విగ్రహాలుగా మారారు. సర్వసభ్య సమావేశాలకు హాజరవుతున్నప్పటికీ వారి ప్రాంతాలకు రావాల్సిన పనులు, నిధులు సాధించుకోలేక పోతున్నారు. అదే విధంగా ప్రోటోకాల్ పాటించడం లేదన్న బాధ వారిని వేధిస్తోంది. అరకొరగా వస్తున్న నిధులను కొన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు ఎగరేసుకుపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మొత్తం మీద అభివృద్ధి పనులు చేపట్టలేక, గ్రామాలకు వెళ్లలేక జడ్పీటీసీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కేంద్రం నుంచి నిధులు రాని నేపథ్యంలో కనీసం రాష్ట్ర ప్రభుత్వమైనా నిధులు కేటాయిస్తుందని ఆశించినప్పటికీ చుక్కెదురే అవుతోంది.

ప్రజలు, రైతుల గురించి ప్రస్తావించరా!


జిల్లాపరిషత్ సమావేశం ఈ సారైనా అర్థవంతంగా నిర్వహిస్తారా లేక మొక్కుబడిగానే కొనసాగిస్తారా అనేది వేచి చూడాల్సిందే. రెండు మూడు గంటల్లోనే సమావేశాలు ముగుస్తుండటంతో ప్రజలు, రైతుల సమస్యలు చర్చకు రావడం లేదు. జిల్లాల విభజన నేపథ్యంలో ఆయా జిల్లాల జడ్పీటీసీలు వారి మండలాల గురించి ప్రస్తావించడానికే సమయం సరిపోవడం లేదని భావిస్తున్నారు. ఇక తీర్మానాలు చేసినప్పటికీ అవి ఉపయోగం లేనివిగా ఉంటున్నాయని అభిప్రాయపడుతున్నారు. డీపీసీ సమావేశం జాడ లేకుండా పోయింది. ప్రస్తుతం సాగర్ ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు. సాగర్‌లో నీరు లేకపోవడంతో వరి నాట్లు కాలేదు. మెట్ట ప్రాంతాల్లో కూడా రైతులు గందరగోళంలో ఉన్నారు. నాలుగో విడత రుణమాఫీ ఇంత వరకు వారి ఖాతాల్లో జమ కాలేదు. పంట రుణాలు కూడా అరకొరగానే ఇచ్చారు. ఇక అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం కొరవడుతోంది. సమావేశాలకు అధికారులు హాజరుకాకుండా ద్వితీయ శ్రేణి అధికారులే వస్తున్నారు. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం జడ్పీ సర్వసభ్య సమావేశం జరగనుంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.70 (అడుగులు)
(116.41 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 400 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 777.90 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.70 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.6 అడుగులుగా నమోదైంది.

డయాలతుస్



- భువనగిరికి మంజూరైన డయాలసిస్ కేంద్రాన్ని రద్దు చేసిన వైద్య ఆరోగ్యశాఖ
- సరైన భవనం లేదంటూనే, హైద్రాబాద్ దగ్గరగా ఉన్నందున రద్దు చేశామంటూ ముక్తాయింపు
- జిల్లాలో సుమారు 1000 మంది కిడ్నీ బాధితులు

(భువనగిరి టౌన్)

జిల్లాల పునర్విభజన అనంతరం ప్రతి జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేస్తామని, మూడో ధఫాలో మంజూరు చేయనున్న 30 డయాలసిస్ కేంద్రాల్లో భువనగిరి ఏరియా అసుపత్రికి ప్రాధాన్యం ఇస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఏరియా ఆసుపత్రిలో తనిఖీకి వచ్చిన సందర్భంగా స్వయంగా ప్రకటించారు. ఇందుకు కొనసాగింపుగా వైద్య శాఖ ఇటీవల డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ఆసుపత్రుల జాబితా విడుదల చేసింది. కానీ ఆ జాబితాలో మాత్రం భువనగిరి ఉసేలేదు. కానీ సూర్యాపేటలో జిల్లాలో 10 యూనిట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొనగా నల్లగొండ జిల్లా ఆసుపత్రిలో ఏడాది క్రితమే డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సరైన భవన వసతి లేదని, జిల్లా కిడ్నీ రోగులకు హైద్రాబాద్ నగరం సమీపంలో ఉన్నందున యాదాద్రి భువనగిరి జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయడం లేదని అధికారులు ముక్తాయింపు ఇచ్చుకున్నారు.


జిల్లాలో 1000 మంది బాధితులు

జిల్లాలో సుమారు 1000 మంది డయాలసిస్ చేయించుకునే బాధితులు ఉన్నట్లు ఒక అంచనా. వీరిలో మెజారిటీ రోగులు వారానికి రెండు, మూడు పర్యాయాలు డయాలసిస్ చేయించుకుంటారు. ఆరోగ్యశ్రీ పథకంలో కొందరు, హెల్త్ కార్డులు, స్వచ్ఛంద సంస్థల చేయూతతో మరికొందరు, నగదు చెల్లించి ఇంకొందరు చికిత్స చేయించుకుంటున్నారు. డయాలసిస్ కోసం వీరంతా హైద్రాబాద్‌లోని వివిధ ఆసుపత్రులకు వెళ్తుంటారు. డయాలసిస్ కోసం 4 గంట లు, ప్రయాణం కోసం మరో 4 గంటలు స్థూలంగా 8 గంటలు వెచ్చిస్తున్నారు. పైగా రోగితో పాటు ఒకరు సహాయంగా వెళ్లాల్సిందే. దీంతో సమయం వృధా అవుతుండడంతో పాటు రోగుల ఆరోగ్యంపై ప్రయణ భారం ప్రభా వం చూపుతోంది. జిల్లా కేంద్రంలో డయాలసిస్ కేంద్రా న్ని ఏర్పాటు చేయగలిగితే రోగులకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు ప్రయాణ భారం తగ్గుతుంది.

డయాలసిస్ ఎందుకంటే...

మానవుడి ఆరోగ్యంలో మూత్రపిండాలది కీలక పాత్ర. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధిచేస్తూ మలినాలను మల మూత్రాల ద్వారా శరీరం వెలుపలికి విసర్జింపజేస్తాయి. మూత్ర పిండాలు పనిచేయని పక్షంలో రక్తంలోని లవణాలు ఇతర విలువైన మూలకాలు విసర్జింపబడతాయి. దీంతో ఆరోగ్యం క్షీణిస్తుంది. ఈ నేపధ్యంలో మూత్రపిండాలు శరీరంలో చేయాల్సిన ప్రక్రియను డయాలసిస్ ద్వారా నిర్వహిస్తారు.

డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



జిల్లా కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి వారానికి రెండు మార్లు డయాలసిస్ కోసం హైద్రాబాద్‌కు వెళ్తున్నాను. దీంతో ఆర్థికంగా, శారీరకంగా పలు ఇబ్బందులకు గురవుతున్నాను. భువనగిరి ఏరియా అసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే మాకు బాధలు తప్పుతాయి.

- గుర్రాల వెంకటేశ్, భువనగిరి

మంజూరైంది రద్దు కావడం బాధాకరం



భువన గిరి ఏరియా ఆసుపత్రికి మంజూరైన డయాలసిస్ కేంద్రం రద్దుకావడం బాధాకరం అధికారులు, నేతల హామీల మేరకు మంజూరైన కేంద్రం ఆ వెంటనే రద్దు కావడం జిల్లా ప్రముఖుల అసమర్థతను చాటుతున్నది. ఇప్పటికైనా డయాలసిస్ కేంద్రాన్ని రప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

- హిరేకార్ చంద్రమౌళి, భువనగిరి

అధికారుల చర్యతో రోగులకు తీరని నష్టం...



మంజూరైన డయాలసిస్ కేంద్రాన్ని అధికారులు రద్దు చేయడం జిల్లాలోని కిడ్ని రోగులకు తీరని నష్టం వాటిల్లుతోంది. ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా డయాలసిస్ అందుతున్నప్పటికీ స్వచ్ఛంద సంస్థలు మాత్రం నెలకు రూ.2వేలు, ప్రతీ డయాలసిస్‌కు రూ.500 ఫీజుగా వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.2వేల నుంచి రూ.3వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. రవాణా, ఇతర ఖర్చుల పేరిట అదనంగా రూ.500 వరకు ఖర్చవుతోంది. వారానికి రెండు పర్యాయాల చొప్పున నెలకు ఎనిమిది మార్లు హైద్రాబాద్ ఆసుపత్రులకు డయాలసిస్ రోగులు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో డయాలసిస్ వైద్య సేవలు అందుబాటులోకి తేగలిగితే రోగులకు పెను ప్రయోజనాలు ఒనగూరుతాయి.

యాదాద్రిలో శ్రావణ పూజలు



స్వామి గజవాహన సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం శ్రావణ పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. వేకువజామున స్వయంభువులను ఆరాధించి బాలాలయ కవచమూర్తులను కొలిచారు. ఆలయ మండలపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి గజవాహన సేవోత్సవం నిర్వహించి నిత్య కల్యాణపర్వాలను ఆగమ శాస్త్ర పద్ధతిలో చేపట్టారు. అనుబంధ శివాలయంలో రామలింగేశ్వరుడికి ఆస్థానపరంగా ఆరాధనలు, ఉప ఆలయంలో చరమూర్తులకు, వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు శైవ సంప్రదాయరీతిలో కొనసాగాయి. స్వామికి బుధవారం భక్తుల నుంచి రూ.6,42,528 ఆదాయం సమకూరింది.

కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ పూజలు

స్వామిని బుధవారం కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ దర్శించకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆయన బాలాలయంలోని కవచమూర్తుల వద్ద సువర్ణ పుష్పార్చన పూజలు చేపట్టారు. ఆలయ మండపంలో అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులను అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు ఏఈవో దోర్బల భాస్కరశర్మ, పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, సిబ్బంది శ్రీకాంత్ సింహాచార్యులు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్‌రావు

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ పనులను బుధవారం వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు పరిశీలించారు. ఆయన ప్రధానాలయం, ముఖ మండపం, రాజగోపురాలు, రక్షణగోడ నిర్మాణాలు జరుతున్న ప్రాంతాల్లో కలియదిరిగి పనులను పరిశీలించారు. దేవస్థాన ఈవో గీతారెడ్డి ఆయనకు పనుల పురోగతిని వివరించారు. నిర్మాణ పనులు వేగంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను మరింత వేగంగా చేపట్టాలని, అనుకున్న సమయాని కంటే ముందుగానే పూర్తి కావానే నిర్మాణ సంస్థల ప్రతినిధులను, శిల్పి కాంట్రాక్టర్లను ఆదేశించారు.

శాస్త్రోక్తంగా నారాయణ అష్టాక్షరీ హోమం

యాదగిరిగుట్ట పట్టణంలో కొండకింద పాత జడ్పీ హైస్కూల్ మైదానంలో బుధవారం అయుత శ్రీ మహా విష్ణు యాగంలో భాగంగా నారాయణ అష్టాక్షరీ జపం, హోమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. యాగశాల మండపంలో రుత్వికులు వేద పారాయణాలు, మూల మంత్ర జప పఠనం చేశారు. యాగశాలలో పంచసూక్త, నారాయణ అష్టాక్షరీ మూల మంత్ర హోమ పూజలు కొనసాగాయి. ఈ విశేష పూజలను యాజ్ఞీకస్వామి రాజశేఖరశర్మ, అయ్యప్పశర్మ నిర్వహించారు. అయుత శ్రీ మహావిష్ణు యాగంలో గురువారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని యాగశాలలో అహోరాత్ర పూజలు, మండపంలో భక్తి భజనలు కొనసాగుతాయని యాగకర్త కేసాప్రగడ హరిహరనాథశర్మ తెలిపారు.



ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కిషన్‌రావు



కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్‌కు ఆశీర్వచనం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,6.15

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - 2.10PM
PVR - బంజారాహిల్స్
PVR ఎ/సి - 4.35PM
PVR ఎ/సి - 1.45PM
INOX ఎ/సి - 4.55PM
INOX ఎ/సి - కాచిగూడ
AMEERPET ఎ/సి - 4.20PM
SHAMEERPET ఎ/సి - 7.50PM
Cinépolis ఎ/సి - 8.05PM
Cinépolis ఎ/సి - 5.10PM
Cinépolis ఎ/సి - 8.05PM
TIVOLI - 11.00,4.20
Cine Planet - కొంపల్లి 10.50, 1.40,4.50,7.45
- దిల్‌సుఖ్‌నగర్ 2.00PM
ఎ/సి - 11.15,6.15
ASIAN - 10.50,1.50,7.50
CINEPRIDE - 11.30,6.15
ASIAN - 1.50,7.40
ASIAN - 1.45,4.50,7.50
ASIAN RADHIKA - 1.45,7.45
ASIAN - దిల్‌సుఖ్‌నగర్
Cinetown - 2.15,9.30
MULTIPLEX - 11.15am
ASIAN - 6.30PM
ASIAN - హన్మకొండ
GEETHA ASIAN - నిజామాబాద్
- కరీంనగర్
ఎ/సి - వరంగల్

తిరుమల - కరీంనగర్
దేవి ఎ/సి - వరంగల్
అశోక - నిజామాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
మయూరి - మంచిర్యాల
శ్రీనివాస - జగిత్యాల
రాజేష్ - గోదావరిఖని
హరిహర - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సాయిబాలాజి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
సాగర్ డీలక్స్ - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట
శ్రీనివాస - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
నవ్య - సూర్యాపేట
చంద్ర - తాండూర్
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
శ్రీదేవి - కొత్తకోట
బృందావన్ - ఆర్మూర్
లక్ష్మీ ఎ/సి - సిరిసిల్ల
GLOBAL CINEMAS

చంటిగాడు, గుండమ్మగారి మనవడు, లవ్లీ వంటి సూపర్‌హిట్ చిత్రాల తర్వాత డైనమిక్ లేడీ డైరెక్టర్ జయ.బి దర్శకత్వంలో వస్తున్న మరో సూపర్ మ్యూజికల్ లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PVR కూకట్‌పల్లి | Cinépolis కూకట్‌పల్లి | SHAMEERPET శామీర్‌పేట | Cine Planet కొంపల్లి

శుక్రవారం నుండి


స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్

రాజా డీలక్స్ - కరీంనగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి
ssvగణేష్ - షాద్‌నగర్
నటరాజ్ - హుజూరాబాద్
సాయికృష్ణ - పరిగి
వేణుగోపాల్ - పాల్వంచ

త్వరలో:

అలంకార్ - సూర్యాపేట వెంకటేశ్వర - మర్రిపెడ వెంకటేశ్వర - తిరుమలగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
రంగా 70 ఎ/సి - వనపర్తి | మహేశ్వరి - మహబూబ్‌నగర్ | బాబా 35 - నారాయణ్‌పేట్

మరియు మీ అభిమాన థియేటర్లలో

SHUKA ENTERTAINMENTS throu REJENDER FILMS - 9848162553



పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
వాసవి 70 ఎ/సి - మధిరా
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్
విజయభాస్కర్ ఎ/సి - భద్రాచలం
శ్రీనివాస ఎ/సి - మహబూబాబాద్
సాయిబాబ ఎ/సి - షాద్‌నగర్
హరిహర ఎ/సి - జమ్మికుంట
విజయభాస్కర్ - భద్రాచలం
మయూరి ఎ/సి - మంచిర్యాల
సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
నవ్య 70 ఎ/సి - సూర్యాపేట
శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
వేణుగోపాల్ ఎ/సి - పాల్వంచ
లక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - సిరిసిల్లా
వెంకటేశ్వర 70 ఎంఎం - సిద్దిపేట

VISHNAVI MOVIES 9676342345 / 9676376767



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE మూసాపేట్ - 2.30,9.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.30,10.30
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.30,7.30
ASIAN ఉప్పల్ - 1.40,10.20
ASIAN అత్తాపూర్ 1.30,7.30,10.30
ASIAN ఎ/సి - చింతల్ 6.15PM
PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
Cine Planet కొంపల్లి ఎ/సి - 10.20PM
PVR మాదాపూర్ - 11.15,7.20
PVR బంజారాహిల్స్ - 1.15,7.55
PVR పంజాగుట్ట ఎ/సి - 4.25PM
PVR కూకట్‌పల్లి - 11.00,4.40,7.35
దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.20
INOX బంజారాహిల్స్ - 2.10PM
INOX కాచిగూడ - 4.15PM
AMEERPET అమీర్‌పేట్ - 4.50PM
Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45PM
Cinépolis అత్తాపూర్ - 10.20PM
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 7.30PM
GEETHA ASIAN నిజామాబాద్ - 1.50PM
ప్రతిమా ఎ/సి - కరీంనగర్
ఎ/సి -వరంగల్ - 4.00PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
శ్రీనివాస - ఖమ్మం
విజయ - హన్మకొండ
వెంకటేశ్వర - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
శ్రీనివాస - గోదావరిఖని
వెంకటేశ్వర - మంచిర్యాల
ప్రియ 70 - కామారెడ్డి
మహేశ్వరి- కొత్తగూడెం
వెంకటేశ్వర - సిద్దిపేట
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
నటరాజ్ - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - కోదాడ
భద్రాద్రి ఎ/సి - భువనగిరి
అనురాగ్ - జహీరాబాద్
శాంత మహల్ - తాండూర్
అరవింద్ కళామందిర్ - నర్సంపేట్
అంజిరెడ్డి - చౌటుప్పల్
శ్రీనివాస ఎ/సి - బోధన్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
మహేశ్వరి - నారాయణ్‌పేట్
రవి - నాగర్‌కర్నూల్
సాయికృష్ణ - పరిగి

రేపే బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 9.00,11.45, 12.00,2.30,2.45, 5.15,5.30,8.00,8.15,11.00
బిగ్ స్క్రీన్: 12.30,4.00,10.15
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis 9.40,10.40,11.30,12.30, 1.30,4.40,7.50,9.25,10.15,11.00
Cinépolis 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis 9.40,10.40,11.30,12.30, 1.30,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50, 4.10,4.45,7.00,7.45,10.00,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
మీరాజ్ శాలీని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్
ASIAN ఉప్పల్ - 10.35,1.35, 1.55,4.45,7.30,7.40,10.40
CINEPRIDE 11.30,2.45,6.20,9.45
ASIAN 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.40,1.40,7.40,10.40
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.15
Cinetown 11.15,2.30,6.15,9.15
MULTIPLEX 11.00,1.50,7.30,10.30
ASIAN ఎ/సి - చింతల్ 2.30,9.30
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00

ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30

మెట్రో - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00

శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన - తార్నాక 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
దేవి 70 ఎ/సి - వరంగల్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం
తిరుమల - నిజామాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
సినీమ్యాక్స్ - జహీరాబాద్
పరమేశ్వరి- కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
దుర్గా కళామందిర్ - జగిత్యాల
ఎస్ఎన్‌టి - రాయచూర్
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ
మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
అమర్ 70 ఎ/సి - బాల్కి
అమర్ ఎ/సి - గంగావతి
మంజునాథ్ - సింధనూర్
జయశ్రీ ఎ/సి - షాపూర్
వెంకటేశ్వర - బసవకల్యాణి
లక్ష్మీ 70 ఎ/సి - కొప్పల్
ఎస్ఎన్‌టి - రాయచూర్
ఇంద్ర సప్నమాల్ - భీదర్

INDRA FILMS RELEASE

బంగారం మార్కెట్‌కు..

శ్రావణ శోభ



- రేపు వరలక్ష్మీ వ్రతం
- వ్రతాలు ఆచరించనున్న మహిళలు
- బంగారు కాసులకు డిమాండ్
- లక్ష్మీదేవి రూపులు సిద్ధం



(నిడమనూరు)

శ్రావణమాసంలో వచ్చే పర్వదినాల్లో వరలక్ష్మీ వ్రతం ఎంతో ముఖ్యమైంది. మహిళల నోములకు అత్యంత ముఖ్యమైన నెలల్లో శ్రావణ మాసం ప్రథమం. ఈ మాసంలో ఎక్కువగా పూజలు, లక్ష్మీదేవి వ్రతాలు చేస్తుంటారు. శ్రావణంలో వరలక్ష్మీ వ్రతానికి ఎంతో ప్రత్యేకత ఉంది. భక్తిశ్రద్ధలతో వ్రతాలు చేస్తే లక్ష్మీదేవి అమ్మవారు కరుణిస్తారని ప్రతిఒక్కరి నమ్మకం. దీంతో మహిళలు ఈ మాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తుంటారు. దీంతో మార్కెట్‌కు పండుగ శోభ వచ్చింది. మార్కెట్‌లో శ్రావణ మాసం సందడి జోరుగా కనిపిస్తోంది. ముఖ్యంగా శ్రావణ రెండో శుక్రవారం ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. వరలక్ష్మీ వ్రతంలో మహిళలు బంగారు లక్ష్మీకాసులతో (రూపులు) అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. కనీసం చిన్న బంగారు కాసుతోనైనా పూజిస్తే అమ్మవారి కరుణా కటాక్షాలు కలిగి ఇంటా సిరులు కురుస్తాయని వారి ప్రగాఢ విశ్వాసం. దీంతో బంగారుకాసులు కొనేందుకు మహిళలు ఎంతో ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలో అమ్మవారి బంగారుకాసులకు ఈమాసంలో ఎంతో డిమాండ్ ఉంటుంది. శ్రావణమాసంలో బంగారు దుకాణాలు మహిళలతో కళకళలాడుతున్నాయి. దీంతో బంగారం మార్కెట్ కొత్త కళను సంతరించుకుంటోంది. శ్రావణ రెండో శుక్రవారం సమీపించడంతో వినియోగదారులు ముందుగానే ఆర్డర్లు ఇచ్చి మరీ బంగారుకాసులు తయారు చేయించుకుంటున్నారు. వ్యాపారులు సైతం అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వివిధ సైజుల్లో రకరకాల అమ్మవారి రూపులు తయారు చేస్తున్నారు. రూ.1000నుంచి రూ.3వేల వరకు ఇవి లభిస్తున్నాయి. ఈ మాసంలో రెండు, మూడో శుక్రవారాలకు ముందు ఇవి ఎక్కువగా అమ్ముడవుతుంటాయి. ఎక్కువమంది మహిళలు శ్రావణ రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తుంటారు. రెండో శుక్రవారం వీలుకాని పక్షంలో కొందరు మూడో శుక్రవారం కూడా వ్రతం చేస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్‌లో 10గ్రాముల బంగారం ధర రూ.29వేల పైచిలుకు ఉంది. అంటే కనీసం ఒక గ్రాము బంగారంతో లక్ష్మీదేవి రూ పు చేయించాలంటే సుమారు రూ.3వేలు అవుతుంది. గతేడాది కంటే ఈ ఏడాది బంగారం ధర తులానికి రూ.వెయ్యి తక్కువగానే ఉంది. బంగారు కాసుల్లో నాణ్యత కోరుకునే వారు కేడీఎంతో చేయించుకుంటే మంచిదని బంగారం వర్తకులు చెబుతున్నారు. ఒకవేళ ఎప్పుడైనా తిరిగి వాటిని అమ్మినా ఇంచుమించు అదే ధర వస్తుందని అంటున్నారు. బంగారు రూపుల్లో నాణ్యతతోపాటు తూకం కూడా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహిళలకు సూచిస్తున్నారు. పైపూత పూసిన రూపులు కాకుండా నాణ్యమైన బంగారు రూపులు కొనుగోలు చేయడం మంచిదంటున్నారు.

అందుబాటులో బంగారుకాసులు



శ్రావణమాసం సీజన్ కావడంతో వరలక్ష్మీ వ్రతాలకోసం వినియోగదారులకు అమ్మవారి బంగారుకాసులు అందుబాటులో ఉన్నాయి. వివిధ రకాల సైజుల్లో తయారుచేసి విక్రయిస్తున్నాం.

విశ్వనాథుల రమేష్, జ్యూయలరీ షాపు, నిడమనూరు.

శుభం జరుగుతుంది



శ్రావణమాసం శుభకరమైంది. ఈమాసంలో వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటే కుటుంబానికి శుభం జరుగుతుంది. నియమ నిష్టలతో వ్రతం చేస్తే యశస్సు, సౌభాగ్యం పెరగడంతోపాటు అమ్మవారు కరుణించి ఇంటా సిరులు కురిపిస్తుంది.

లక్ష్మీనర్సయ్య శర్మ, జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు.

(కలెక్టరేట్, సూర్యాపేట)





లేడి పిల్లల్లాంటి చిన్నారులు వాళ్లు.. దేశానికి రేపటి పౌరులు ఈ బాలలు.. భవిష్యత్ భారతానికి వీరే పునాదులు.. చిట్టి పొట్టి అడుగులు వేసుకుంటూ.. మారాం చేసుకుంటూ పాఠశాలకు వెళ్లే పిల్లల నుంచి పబ్లిక్ పరీక్షలు రాసే పదో తరగతి టీనేజర్ల వరకు ఇప్పుడు వెన్ను నొప్పితో బాధపడుతున్నవారే. చిన్న వయసులోనే అధిక పుస్తకాల రూపంలో వారిపై పెద్ద బరువులు పెడుతుంటే.. దేశానికి దిక్సూచిలా నిలవాల్సిన చిన్నారులు వెన్ను సమస్య, భుజాల నొప్పితో బాధపడుతున్నారు. బండెడు పుస్తకాలను బస్తాల్లాంటి బ్యాగ్‌లతో మోస్తున్న పసివాళ్లు పనివాళ్లుగా కనిపిస్తున్నారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పుస్తకాల మోతపై పాఠశాల యాజమాన్యాల దృక్పథం మారాలని, బరువు తగ్గించేందుకు కృషి చేయాలని పలువురు సూచిస్తున్నారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు కూడా శ్రద్ధ పెట్టి చిన్నారులపై భారం తగ్గించాలని వారు కోరుతున్నారు.

- విద్యార్థులకు తప్పని పుస్తకాల భారం
- ఆరోగ్య సమస్యలతో చిన్నారుల అవస్థలు
- ఆదేశాలు పట్టించుకోని ప్రైవేట్ విద్యాసంస్థలు
- స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం
- పక్కాగా అమలు చేయని విద్యాశాఖ

చదువు బరువెక్కుతోంది. బాల్యంపై మోయలేని పెనుభారం పడుతోంది. బండెడు పుస్తకాలు మోయలేక పసిప్రాయం బావురుమంటోంది. లాభాపేక్షతో పలు ప్రైవేటు పాఠశాలల పుస్తకాలు మోత మోపిస్తున్నాయి. చట్టాలన్నీ చట్టుబండలవుతండటంతో లేతవయస్సులో వెన్నుపూస వంగిపోతోంది. దీంతో చిన్నారులు విలవిల్లాడుతున్నారు. నిత్యం 25నుంచి 40వరకు పాఠ్య, నోట్ పుస్తకాలు మోయలేక అల్లాడిపోతున్నారు. ఇవికాక లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్ అదనంగా ఉండనే ఉన్నాయి. నిబంధనలు అమలుకు నోచుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వయస్సుకు మించిన భారంమోస్తే భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. దీంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పుస్తకాల బరువు తగ్గించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. కానీ అట్టి ఆదేశాలను విద్యాశాఖాధికారులు అమలు చేయడం లేదు.



కట్టడి చేస్తేనే..

పిల్లల శరీర బరువులో బ్యాగ్ బరువు 10 శాతానికి మించకూడదు. అంతకంటే బరువు ఎక్కువగా ఉంటే ఎముకలు, వెన్నుపూసకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటారు. 18 ఏళ్ల వరకు ఎముకలు వృద్ధి చెందుతాయి. ఆ వయసులోపు ఎక్కువ బరువు మోస్తే అది పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

పుస్తకాల మోత..

వెన్నుకువాత

నిబంధనలకు తూట్లు

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు లాభాపేక్షతో అవసరం లేని పుస్తకాలు, నోట్ బుక్స్ కొనమంటున్నారు. పలు పబ్లికేషన్లు రూపొందించిన పుస్తకాలు చేసే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. ఎల్‌కేజీ విద్యార్థికి ఆరునుంచి 10 పాఠ్యపుస్తకాలకు తోడు నోట్‌బుక్స్ తీసుకోవాల్సి వస్తుంది. వాటికి తోడు లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్ ఉంటున్నాయి. అన్ని కలిపి నాలుగు నుంచి ఆరు కిలోల బరువు ఉంటున్నాయి.



కొన్ని జాగ్రత్తలు...

- బ్యాగులో రెండువైపులా పుస్తకాలు సమానంగా ఉండాలి.
- చిన్నచిన్న పుస్తకాలను బ్యాగ్ ముందు వరుసలో పెట్టుకోవాలి.
- లావు, గట్టిగా ఉండే పుస్తకాలను వీపునకు తగిలేలా బ్యాగ్‌లో అమర్చుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న బ్యాగ్‌ను ఒక చేతితో, తక్కువ బరువు ఉన్న టిఫిక్ బాక్స్‌ను మరో చేతితో పట్టుకోకూడదు.
- బ్యాగ్ తగిలించుకున్నాక నిటారుగా నడవాలి.
- ఒక్క చేత్తో బ్యాగ్‌ను లేపవద్దు, ఒకే చేతితో పట్టుకుని నడవొద్దు.
- పుస్తకాల బ్యాగుతో వంగి నడవొద్దు.
- కూర్చున్నప్పుడే బ్యాగును భుజానికి తగిలించుకుని లేవాలి.
- అధిక బరువుతో మెట్లు ఎక్కేటప్పుడు క్రమ పద్ధతిలో ఎక్కాలి
- 20కిలోల బరువున్న పిల్లలకు రెండు కిలోల బరువున్న బ్యాగ్‌లే ఉండేలా చూడాలి.



అనారోగ్యంపాలు..

పిల్లలు స్థాయికి మించి బరువు మోస్తుండటంతో వారు అనారోగ్యాల బారిన పడుతున్నారు. లేత వయసులో భారం పడుతుంది. దీంతో వారి వెన్నుపూసపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చిన్నతనంలోనే వెన్నుపూసలపై భారం పడితే భవిష్యత్‌లో మరింత తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. పిల్లలు చిన్నతనంలోనే వంగిపోవడం కనబడుతుంది.

తల్లిదండ్రులకు తప్పని తిప్పలు

విద్యార్థుల చదువుల విషయంలో తల్లిదండ్రులకు తిప్పలు తప్పడంలేదు. విద్యార్థుల పుస్తకాల బరువు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు మోయలేకపోతున్నారు. దీంతో చేసేది లేక విద్యార్థుల బ్యాగులను వారి తల్లిదండ్రులు మోయాల్సి వస్తుంది.

నిర్లక్ష్యం చేస్తే.. ఇక అంతే సంగతి

చిన్న పిల్లల్లో ఎముకలు అరగడం, జీవనశైలి వ్యాధులు ఉండవు. అందువల్ల పిల్లలు నడుము నొప్పి అని చెబితే తల్లిదండ్రులు ని ర్లక్ష్యం చేయకుండా వైద్యనిపుణుడిని సంప్రదించాలి. నడుంనొప్పి వెన్నెముకపై ఏర్పడిన ఒత్తి డి కారణంగా రావచ్చు. పిల్లల వెన్నుపూసపై ఒత్తిడి ఉందో లేదో సులువుగా తెలుసుకోవచ్చు. పిల్లలను కాళ్లు రెండు దగ్గరగా పెట్టించి పాదాలను చేతులతో తాకమనాలి.పిల్లలు ఇలా ముం దుకు వంగినపుడు భుజాలు రెండు సమానంగా ఉంటే వెన్నుపై ఒత్తిడి లేదని, భుజాలు పైకి కిందకు తేడాగా కనిపిస్తే ఒత్తిడి ఏర్పడినట్లు గ్రహించాలని వైద్యులు చెబుతున్నారు.




జిల్లాలో 1,277 పాఠశాలలు

1,277 పాఠశాలలు

సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మొత్తం 1,277 ఉన్నాయి. అందులో ప్రభుత్వ పాఠశాలలు 1002 ఉండగా ప్రైవేటు పాఠశాలలు 275 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థులు 1.50లక్షల మంది వివిధ తరగతుల్లో విద్యనభ్యసిస్తుండగా, కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 60వేల మంది చదువుతున్నారు.



బ్యాగుల బరువు.. ఉండాల్సిన నిబంధనలు



విద్యాసంస్థల్లో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వాటర్ బాటిల్‌తోపాటు ఇతర వస్తువులు కలిపి ఏ తరగతిలో విద్యార్థికి ఎంత బరువు ఉండాలో ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యార్థి బ్యాగు బరువు 5నుంచి 7 కిలోల వరకు ఉంటుంది. రెండో తరగతి విద్యార్థి బ్యాగు బరువు 9 కిలోలు, 5వ తరగతి విద్యార్థి బ్యాగు బరువు 10కిలోలు, 7వ తరగతి విద్యార్థి బ్యాగు బరువు 12కిలోలు ఉంటుంది. పదో తరగతి విద్యార్థి బ్యాగు బరువు 17 కిలోల వరకు ఉంటుంది. దీంతో ప్రభుత్వం పుస్తకాలు, బ్యాగుతో సహా ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల బ్యాగుల బరువు 1.5 కిలోలు, 3నుంచి 5 తరగతుల విద్యార్థుల బ్యాగుల బరువు మూడు కిలోలు, 6వ, 7వ తరగతుల విద్యార్థుల బ్యాగుల బరువు నాలుగు కిలోలు, 8, 9 తరగతుల బ్యాగుల బరువు 4.5 కిలోలు, 10వ తరగతిలో బ్యాగుల బరువు 5 కిలోలు మాత్రమే ఉండాలని నిబంధనలు విడుదల చేసింది.

ఒకవైపుతోనే ఇబ్బందులు

బ్యాగుల బరువే కాదు వాటిని వేసుకొనే విధానం వల్ల కూడా పిల్లలు ఆరోగ్య సమస్యల బారిన పడతారు. భుజానికి ఒక వైపు బ్యాగ్ వేసుకోవడం వల్ల కూడా సమస్యలు తప్పవు. పుస్తకాల బ్యాగ్ బరువు అధికంగా ఉంటే పిల్లల మెడ, వెన్ను, భుజం నొపలు వేధిస్తాయి. వెన్నెముకను వంకరగా మార్చే స్కోలియోసిస్ వంటి సమస్య ఉత్పన్నం కావచ్చు. భుజాలు, తుంటి ప్రాంతాలు రెండు సమానంగా లేకపోతే ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువ. దీని వల్ల పిల్లలు క్రమంగా వంగిపోతుంటారు. బరువు బ్యాగులు వేసుకుని వంగి నడవడం వల్ల భవిష్యత్తులో వీరు గూని బారిన పడే ప్రమాదం పొంచి ఉంటుంది.



ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని విద్యాసంస్థలు


విద్యార్థుల పుస్తకాల బరువును తగ్గించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ ఆ ఆదేశాలను మాత్రం ప్రైవేటు విద్యాసంస్థలు పట్టించుకోవడంలేదు. మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం వాటిని పక్కాగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రకటించలేదు. దీంతో బ్యాగులు బరువు తగ్గడంలేదు. కనీసం విద్యాశాఖాధికారులు అయినా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టడం లేదు. బ్యాగుల బరువు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపడతారన్న అంశంలో స్పష్టమైన విధానం ప్రకటించలేదు. బ్యాగుల బరువును విద్యాసంస్థలు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాయి అనే అంశాలను పరిశీలించేందుకు జిల్లాస్థాయి అధికారులు, డీఈవోలు తనిఖీలు చేయాలంటూ ఆదేశాలు ఇచ్చి వదిలేసింది. నిబంధనలు అతిక్రమించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయడమా, క్రిమినల్ కేసులు పెట్టడమా లాంటి విషయాలపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. దీంతో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు అమలు జరిగేలా కనబడటం లేదు.





ఈ బెల్టు బ్యాగులు మంచిది

బెల్టులు ఉన్న బ్యాగులు వాడడం ఉత్తమం. పుస్తకాల సైజును బట్టి బ్యాగ్‌ను ఎంచుకోవాలి. రెండు భుజాలకు, నడుముకు పెట్టుకునే బెల్టు ఉన్న బ్యాగ్‌ను ఎంపిక చేసుకోవాలి. బ్యాగ్‌లకు ఉండే బెల్టులను రెండు భుజాలకు వేసుకుని నడవాలి. బ్యాగ్ కిందివైపు ఉండే బెల్టును నడుముకు కట్టుకోవాలి.





సమయానుకూలంగా..

పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కలిసి పుస్తకాల బరువుపై దృష్టి సారించాలి. అన్ని పుస్తకాలు ఒకేసారి కాకుండా ఏ రోజు ఏ పుస్తకాలు అవసరమో వాటిని టైమ్ టేబుల్ ప్రకారం తెచ్చుకొనేలా ఏర్పాట్లు చేయాలి. కొన్ని పుస్తకాలు ర్యాక్‌లో, ఇంకొన్ని పుస్తకాలు పిల్లల ఇంటికి తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడం మంచిది.





'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రీ ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రుబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్ట్‌లెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) దర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question.
The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
   (1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
   (5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
   (1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
   (5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
   (1) 48% (2) 54% (3) 60% (4) 64%
   (5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
   (1) 62% (2) 64% (3) 68% (4) 66%
   (5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
   (1) 72 km/hr (2) 90 km/hr
   (3) 112.5 km/hr (4) 100 km/hr
   (5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
   (1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
   (4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
   (1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
   (1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
   (4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
   (1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
   (5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
    (1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
    (5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.
Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
    II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
    II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
    II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
   $= \frac{245}{3.5} = 70$ km/hr
   ∴ speed of Train L on Tuesday
   $= 2 \times 75 - 70 = 80$ km/hr
   ∴ Required distance travelled by Train L on tuesday
   $= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
   $= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
   $= 70$ km/hr
   Speed of Train M $= \frac{180}{2.5}$
   $= 72$ km/hr
   Speed of Train N $= \frac{285}{5}$
   $= 57$ km/hr
   Speed of Train O $= \frac{405}{4.5}$
   $= 90$ km/hr
   Speed of Train P $= \frac{315}{3}$
   $= 105$ km/hr
   Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
   $= 54.28\% \approx 54\%$
4. (2) Speed of Train M on Monday
   $= 72$ km/hr
   Speed of Train M on Tuesday
   $= 72 \times \frac{75}{100} = 54$ km/hr
   Speed of Train L on Monday
   $= 70$ km/hr
   Speed of Train L on Tuesday
   $= 70 \times \frac{120}{100} = 84$ km/hr
   Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
   $= 64.28\% \approx 64\%$
5. (3) Distance travelled by Train O on Tuesday
   $= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
   Required Speed
   $= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

   Mobile + 25% Laptop – 15%
   +5%
   [5–(–15)] = 20% [25 –5)] = 20%

   Required ratio = 1 : 1
   C.P of mobile $= \frac{78000}{2} \times 1$
   = ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
   B : C = 2 : 3 = 6 : 9
   A : B : C = 10 : 6 : 9
   Ratio of profit
   = 10 × 12 : 6 × 12 : 9 × 6
   = 20 : 12 : 9
   Required difference $= \frac{12300}{41} \times 3$
   = ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
   ATQ,
   $z \times x \times 2 = 4 \times y \times 1$
   $\Rightarrow x = y$
   $2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
   (Here d = days)
   $d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
   $= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
   ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
   $= 4050$
   $\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
   $\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
    Total marks = 40 × 100 = 4000
    Required correct average
    $= \frac{4000-(83-53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
    $\Rightarrow a^2 + 7a - 30 = 0$
    $\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
    $\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
    $\Rightarrow (a-3)(a+10) = 0$
    $\Rightarrow a = 3, -10$
    II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
    $\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
    Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
    $\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
    $\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
    $\Rightarrow (6a-14)(a-3) = 0$
    $\Rightarrow a = \frac{14}{6}, 3$
    II. $6b^2 + 25b + 21 = 0$
    $\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
    $\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
    $\Rightarrow (6b+7)(b+3) = 0$
    $\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
    $\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
    $\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
    II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
    $\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
    $\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
    Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
    $\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
    $\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
    $\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
    $\Rightarrow (5a-12)(a-3) = 0$
    $\Rightarrow a = \frac{12}{5}, 3$
    II. $25b^2 - 90b + 72 = 0$
    $\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
    $\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
    $\Rightarrow (5b-6)(5b-12) = 0$
    $\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
    Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
    $\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
    $\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
    $\Rightarrow (9a+27)(a+6) = 0$
    $\Rightarrow a = -\frac{27}{9}, -6 \quad = -3, -6$
    II. $7b^2 - 7b - 84 = 0$
    $\Rightarrow b^2 - b - 12 = 0$
    $\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
    $\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
    $\Rightarrow (b+3)(b-4) = 0$
    $\Rightarrow b = -3, 4$
    Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్/ జావా ఎంటర్ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్టి

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్లు: న్యూఢిల్లీ, కోల్కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్సైట్: www.niepid.nic.in

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?




ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?


ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



లైంగికత
మహిళలు - 52
పురుషులు - 48



కంప్యూటర్
సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



మేని ఛాయ (స్కిన్ కలర్)
తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



జాతీయత
ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



విద్య
కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99


హెచ్ఐవీ
(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)
సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99






ఆహారం
స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా అన్నీ తినగలిగేవాళ్లు - 30
అనారోగ్యకర ఆహారం తినేవాళ్లు - 50
కొన్నిసార్లు దీర్ఘకాలంగా ఆహారం లేనివాళ్లు - 20
పోషకాహార లోపంతో ఉన్నవాళ్లు మరణించే స్థితిలో ఉన్నవారు - 1


స్వేచ్ఛ
స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత
అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్
విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్



వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. గభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY CUTE PREGNANT
BOTTLE DIAPERS PACIFIER
BOUNCER GIGGLE RATTLE
BOY GIRL SMILE
CRAWL LABOR SNUGGLE
CRIB ONESIE SOFT

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



PRASADS	8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR INORBIT MALL	10.10,1.35,4.10,7.35,10.45
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR CENTRAL MALL	10.10,12.45,4.20,7.15,10.50
PVR FORUM MALL	10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX	10.10,1.20,4.20,7.20,10.30
INOX	10.00,3.50,6.50,10.00
Cinemas AMEERPET	10.10,1.20,7.35,10.50
Cinemas SHAMEERPET	ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis KUKATPALLY	10.00,4.20,7.20,10.40
Cinépolis	10.00,4.20,7.40,10.40
Cinépolis ATTAPUR	10.10,4.10,7.30,10.45
TIVOLI SECUNDERABAD	సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet	- 10.15,1.25,4.15,7.30,10.30
CINEMAS	10.00,4.20,7.30,10.20
T	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN	- 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN CINEPRIDE	- 11.00,2.15,6.00,9.15
ASIAN MULTIPLEX	- 10.30,4.30,7.40,10.40
ASIAN	- 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA	- 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA	- దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown	ఎ/సి - మియాపూర్ 11.00
BVK MULTIPLEX L.B.NAGAR	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH	- చింతల్ 11.15,6.30
ASIAN	- 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN	- 10.20,1.25,7.35,10.40
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మరిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల

లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్
శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మీ - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి

సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల
అన్నపూర్ణ - ముల్కనూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్

సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మీ ఎ/సి - ఖానాపూర్
లక్ష్మీ - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్
అన్నపూర్ణ - చేల్పూర్
సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తల్

RK Media - 7799777904

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40
PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00
PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40
PVR FROUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX GVK 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
MIRAJ ఎ/సి - 10.00,1.10,7.40,10.30
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
ASIAN CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC Cinemas కృష్ణ కళామందిర్ - జనగాం | SVC Cinemas శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం
Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మిశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మినరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - ఆశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎన్నిక


రఘుమారెడ్డి

చండూరు: కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా చండూ రుకు చెందిన సామ రఘుమారెడ్డిని నియమించినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు గోనె నాగేశ్వర్ రావ్ తెలిపారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డికి, కోమటి వీరేశం, మంచుకొండ రామూర్తి, రావిరాల శ్రీనివాసులు, అన్నెపర్తి యాదగిరిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఖేల్ భారత్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేవైఎం నాయకులు

దేవరకొండ టౌన్: బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించే ఖేల్ భారత్‌ను విజయవంతం చేయాలని బుధవారం పట్టణ బీజేవైఎం ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేవైఎం నగరశాఖ అధ్యక్షుడు నారాయణదాసు చండీశ్వర్ మాట్లాడుతూ ఆగస్టు 4న నల్లగొండలోని నాగార్జున కళాశాలలో నిర్వహించే కబడ్డీ పోటీల్లో 18 నుంచి 25 ఏళ్ల నిండిన యువకులు పాల్గొనాలని కోరారు. ఆసక్తిగల క్రీడాకారులు 9848816165ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, వనం జగదీశ్వర్, శివార్ల రమేష్, గుండాల అంజయ్య, గంప ఫణి, రవికుమార్, నర్సింహ, నరేందర్, నరేష్, గణేష్, శ్రీనివాస్ గౌడ్, ఫణి, వెంకటయ్య, విజయ్, మోహన్, శేఖర్‌రెడ్డి, నాగరాజు, అంజి, బిక్కు తదితరులు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాడాలి

● సరికొండ జనార్దన్‌రాజు


నియామక పత్రం అందజేస్తున్న జనార్దన్ రాజు

పెద్దఅడిశర్లపల్లి: బీసీలు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సరికొండ జనార్దన్‌రాజు అన్నారు. బుధవారం పీఏపల్లి మండలం అజ్మాపురంలో జరిగిన గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. అనంతరం అజ్మాపురం గ్రామశాఖ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బూడిద ఎల్లయ్య, రమేష్, కోశాధికారిగా శ్రీనివాసచారి, సురేష్‌గౌడ్‌తోపాటు 8 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షుడు గనపురం శంకర్, జల్లా వెంకటేశ్వర్లు, నగేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్: ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మీ అన్నారు. శ్రీరామనందా తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మలగం లక్ష్మణ్, రామకృష్ణ, రమేష్, సైదులు, నాగరాజు, చంటి, శోభ, నాగమణి, వెంకన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

‘అభివృద్ధి నిరోధకులు కాంగ్రెస్ నాయకులు’


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి నిరోధకులని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో కల్యాణలక్ష్మీ పథకం లబ్ధిదారులకు చెక్కులు, 118 మందికి సాదాబైనామా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ పథకం నిరుపేదలకు ఓ వరంలాంటిదన్నారు. 60 ఏళ్ల సమైఖ్యాంధ్ర పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేక వెనకబడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నియోజకవర్గానికి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేసి సాగు, తాగునీరు అందించి సశ్యశామలం చేయడానికి కృషి చేస్తున్నారని, కానీ అభివృద్ధిని అడ్డుకుంటు కాంగ్రెస్ నాయకులు ఆటంకం కల్పిస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి ఆగదన్నారు. బాధిత భూనిర్వాసిత రైతుల త్యాగాల వలనే 2 లక్షల ఎకరాల భూములకు సాగు నీరు అందు తుందన్నారు. అంతకుముందు మోడల్ పాఠశాల ఆవరణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. సమావేశంలో ఇంచార్జి తహసీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీవో రామకృష్ణశర్మ, ప్రిన్సిపాల్ అభిలాష్, మండలపార్టీ అధ్యక్షుడు దంతు జగదీశ్వర్, ఎంపీటీసీ మారేగోని వెంకటయ్య, సర్పంచ్‌లు మునగాల అంతిరెడ్డి, రాజునాయక్, టెలికమ్యూనికేషన్ మెంబర్ లఫంగి నర్సింహ, గంట కృష్ణ, చెరుకు లింగంగౌడ్, రవీందర్‌రెడ్డి, బచ్చు రామకృష్ణ, శ్రీధర్, మారేగోని వెంకటయ్య, గంట కృష్ణ సరిత, జెల్లా కృష్ణ, మాకం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వాక్సిన్ అందించాలి: ఆర్డీవో


హాలియాలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో


పెద్దవూరలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

హాలియా: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు అందించేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీవో కిషన్‌రావు అన్నారు. హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించి మీజిల్స్, రూబెల్లా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాక్సిన్ అందేలా చూడాలన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 23వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో హరితహారాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యుటీ డీఎమ్‌హెచ్‌వో కృష్ణకుమారి, వైద్యాధికారి శ్రీనివాస్, తహసీల్దార్‌లు హరికృష్ణ, నాగార్జున్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు జానయ్య, వెంకటాచారి, రఫీ ఖున్నీసాబేగం, సీడీపీవో పద్మావతి, ఎమ్ఈవోలు తరి రాము, బాలునాయక్, లకుపతినాయక్, ఏపీవోలు వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, గోపాల్‌రెడ్డి, హెచ్ఎంలు జలంధర్‌రెడ్డి, గోపి నాయర్, సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్ రూబెల్లా టీకాలపై అవ గాహన

పెద్దవూర: మండలంలోని చలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉచితంగా అందించే టీకాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీప్రభ, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి: ఏపీవో

పెద్దవూర: ఉపాధి హామీ కూలీలు బ్యాంకు ఖాతాలకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని ఏపీవో గో పాల్‌రెడ్డి తెలిపారు. బు ధవారం మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అక్టోబర్ నుంచి నేరుగా కూలీల అకౌంట్లలో డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై గ్రామాల్లో ఈజీఎస్ సిబ్బంది కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పావని, ఫీల్డు అసిస్టెంట్లు ఎల్లయ్య పాల్గొన్నారు.

వేంపాడ్ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

నిడమనూరు: మండల పరిధిలోని వేంపాడ్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నారబోయిన రమణను విధుల నుంచి తొలగిస్తూ డీఆర్‌డీఏ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కూలీలకు పనులు కల్పించడం లేరని, అవినీ తికి పాల్పడుతున్నారని కొంత కాలంగా గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఆమెపై ఆరోపణలు చేస్తున్నారు. సామాజిక తనిఖీలో సైతం కూలీలు ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. ఆమెను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల జిల్లా కేంద్రంలో గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయయాన్ని ముట్టడించి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫీల్డు అసిస్టెంట్‌పై ఫిర్యాదులు రావడంతో స్పందించిన ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఏపీడీ జగదీశ్వర్‌రెడ్డి విచారణ చేసి అధికారులకు నివేదిక అందజేయడంతో ఆమెను సస్పెండ్ చేస్తూ డీఆర్‌డీఏ పీడీ అంజయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

గిరిజన రైతులకు ఎరువుల సబ్సిడీ ఇవ్వాలి

పెద్దవూర: గిరిజన రైతులకు ఎరువుల సబ్సిడీ వర్తింపచేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పాల్తీతండా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జటావత్ రవి నాయక్ పాల్గొన్నారు.

నిరుద్యోగులతో ఆటలాడుకుంటున్న ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న అంజి

మిర్యాలగూడ అర్బన్ : అనుభవరాహిత్యంతో ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుకుంటోందని బీసీ యువ విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలగిరి అంజి అన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల నిరుద్యోగులతో బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్ష ఉద్యోగాలిప్పిస్తామని ఎన్నికల మేనిఫేస్టోలో పేర్కొన్న సీఎం కేసీఆర్ వందల సంఖ్యలోనే ఉద్యోగ నియామకాల ప్రకటనలు విడుదల చేశారన్నారు. అధిక సంఖ్యలో ఉద్యోగాల భర్తీకోసం నిర్వహించిన గురుకుల, గ్రూప్-2 పరీక్షల నిర్వహణలో టీపీపీఎస్సీ ఘోరంగా విఫలమైందన్నారు. అత్యంత బాధ్యతగా వ్యవహరిస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తూ పరీక్షలు నిర్వహించని పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు. ఇప్పటి వరకూ నిర్వహించిన అన్ని పరీక్షలూ ఏదో ఒక కారణంతో కోర్టు పరిధిలోకి వెళ్లాయన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చకుండా బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఇండ్ల గణేష్, రాచూరి వేణు, ప్రవీణ్‌నాయుడు, ఉపేందర్, శంఖు, షారూఖ్, పోహల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో ప్రజల అవస్థలు

శాలిగౌరారం: మండలంలో సుమారు 15 రోజులుగా విద్యుత్ కోతలు అధికం కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శాలిగౌరారం 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గురజాల, శాలిగౌరారం, ఊట్కూరు వల్లాల, పెర్కకొండారం గ్రామాలున్నాయి. తరచుగా బ్రేక్‌డౌన్ కావడంతో గంటల తరబడి సరఫరా నిలిచిపోతుంది. రోజుకి ఆరు గంటలు కూడా కరెంట్ ఉండటంలేదు. కొన్ని గ్రామాలకు వి ద్యుత్ సరఫరా పునరుద్ధరణకు తీసుకుంటున్నా బ్రేక్‌డౌన్ అవుతున్నందున సఫలమవ్వడం లేదు. రాత్రి దోమల బె డద, పగలు ఉక్కపోతతో ప్రజలకు కంటిమీద కనుకు ఉండటం లేదు. అధికారులు స్పందించి విద్యుత్ కోతలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈత చెట్లతో గీత కార్మికులకు ఉపాధి: ఎమ్మెల్యే



నకిరేకల్: పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. హరితహారంలో భాగంగా బుధవారం మండలంలోని గోరెంకలపల్లి గ్రామంలోని చెరువు కట్టపై ఈత మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికీ రెండు మొక్కలు చొప్పున నాటాలన్నారు. ఈత చెట్లతో గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా చెరువు కట్టపై 1200 ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డోని వెంకటమ్మ క్రిష్టయ్య, ఉపసర్పంచ్ వెంకటమ్మ చెట్టిపల్లి భాస్కర్, నర్సింగ్ శ్రీను, బండారు ప్రవీణ్, నర్సింగ్ ముత్తయ్య, మన్నెం వీరమల్లు, చెట్టిపల్లి వెంకన్న, ఆర్ఐ ప్రసాద్‌రెడ్డి, వీఆర్వో శంకర్, సత్యనారాయణ, రామకృష్ణలుపాల్గొన్నారు.

మండలంలోని నోముల గ్రామానికి చెందిన మాచర్ల బిక్షమయ్యకు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీర్లపాటి రమేష్, సోమా యాదగిరి, కట్టంగూరు జెడ్పీటీసీ మాద యాదగిరి, గాదగోని కొండయ్య, భీమనబోయిన లింగరాజు, పాపారావు, మాచర్ల రాములు, శైలేష్‌లు పాల్గొన్నారు.

● మోకాళ్లపై నిలబడి ఎమ్మార్పీఎస్ కార్యకర్తల నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

నార్కట్‌పల్లి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నార్కట్‌పల్లిలో చేస్తున్న రిలే దీక్షల్లో భాగంగా బుధవారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీను, నల్ల అశోక్, బోడ శంకర్, పెరిక శ్రీకాంత్, గుండె విజయ్‌కుమార్, కోక సంజీవ, పరమేశం, మేడి ఉపేందర్, మంద స్వామిలు పాల్గొన్నారు

సోదర భావంతో ఉండాలి: పాపిరెడ్డి



ఏవీఎంలో రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నకిరేకల్: విద్యార్థినీ విద్యార్థులు సోదరభావంతో మెలిగి మానవ విలువలను పరిరక్షించాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు, ఏవీఎం విద్యా సంస్థల అధినేత కందాళ పాపిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఏవీఎం విద్యా సంస్థల్లో బుధవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షా బంధన్ కార్యక్రమంలో మాట్లాడారు. స్వదేశీ వస్తువులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నకిరేకల్ కండ కార్యదర్శి యల్మకంటి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పైళ్ళ శశిధర్‌రెడ్డి, పీఆర్వో చందన్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌రెడ్డి, బీఈడీ, డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి, పావని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లి పాలే అమృతం: సీడీపీవో రత్తమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో రత్తమ్మ

నకిరేకల్: తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని ఐసీడీఎస్ సీడీపీవో డి.రత్తమ్మ అన్నారు. పట్టణంలో బుధవారం ప్రాజెక్టు పరిధిలోని గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యంపై జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఈనెల 3, 4వ తేదీల్లో గృహాలలో, 5, 6వ తేదీల్లో ఆసుపత్రుల్లో అవగాహన కలిగిస్తామన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బి.వెంకటరమణ, అరుణశ్రీ, లీలా కుమారి, వి.సోమయ్య, కె. నాగలక్ష్మి, సీహెచ్ అనసూయ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.వెల్లెంల (నార్కట్‌పల్లి): తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం బి.వెల్లెంల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పుట్టిన బిడ్డకు ముర్రు పాలతో లభించే పోషకాలు, వ్యాధి నిరోధక ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో చిరుమర్తి ధర్మయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత, హెచ్ఎం రవీందర్‌రెడ్డి, అంగన్‌వాడీ వ ర్కర్లు మౌనిక, రేణుక, శంకరమ్మ, ఎఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

● కనకదుర్గా ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు రేపు

నకిరేకల్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ కనకదుర్గా దేవాలయంలో ఈనెల 4వ తేదీన వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి తెలిపారు. ఉదయం 10.05 గంటలకు అమ్మవారి సన్నిధిలో స్త్రీలు, కన్యలచే సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

● రూ13.15లక్షలకు బొప్పారం చేపల చెరువు వేలం

బొప్పారం(కేతేపల్లి): మండలంలోని బొప్పారం ఊరకుంట చేపల చెరువు వేలం పాటను బుధవారం నిర్వహించారు. ఈ చెరువు వేలం ధరను వేలం కనీస ధర రూ.9లక్షల 77వేల 166 రూపాయలని నిర్ణయించగా తిరుపతి దుర్గం మల్లయ్య రూ.13లక్షల 15 వేలకు పాడారు. వేలం పాటలో ఈవోపీఆర్డీ జయమ్మ, సర్పంచ్ కాల్సాని లింగయ్య, పంచాయితీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ నీలం మల్లయ్య పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిక్షంరెడ్డి



బిక్షం రెడ్డి

నకిరేకల్: రెడ్డి జాగృతి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శాలీగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన గన్నపురెడ్డి బిక్షంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల నల్లగొండలో జరిగిన రెడ్డి జాగృతి సంఘం సమావేశంలో బిక్షంరెడ్డితో పాటు అర్గనైజింగ్ సెక్రటరీగా అదే గ్రామానికి చెందిన కొత్త అశోక్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా గన్నపురెడ్డి సత్తిరెడ్డిలను ఎన్నుకున్నారు. బిక్షంరెడ్డి బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్‌లో తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించి రెడ్డి కులస్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. నియామకానికి సహకరించిన సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి: నరేష్ గౌడ్



ప్రచార పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీజేవైఎం నాయకులు

చిట్యాల: ఖేల్ భారత్‌లో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి నల్లగొండలో నిర్వహించే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్ కోరారు. బుధవారం చిట్యాలలో కబడ్డీ పోటీల ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంశాల అనిల్, మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు మాస శ్రీనివాస్, శికిలంమెట్ల అశోక్, కోల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

● భువన నిర్మాణ కార్మికులకు అండగా సంఘం: రవి



ఆర్థిక సహాయం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

చిట్యాల: భవన నిర్మాణ కార్మికులకు సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు జిట్ట రవి అన్నారు. ఇటీవల మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులు గాదే బుచ్చిరెడ్డి, మంటిపల్లి నర్సింహ కుటుంబ సభ్యులకు బుధవారం సంఘం ఆధ్వర్యంలో రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వావిరాళ్ల మల్లేష్, పాల నర్సింహా, పాల ఊషయ్య, చిరబోయిన సత్తయ్య, పాల కృష్ణ, మంచాల గణేష్‌లు పాల్గొన్నారు.

● ఆరెగూడెంకు పంచాయతీ హోదా కల్పించాలి

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి ఆవాస గ్రామమైన ఆరెగూడెం గ్రామానికి పంచాయతీ హోదా కల్పించాలని కోరుతూ పెద్దకాపర్తి ఉప సర్పంచ్ రాసమళ్ల జానయ్య ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బట్టు అరుణ, జెడ్పీటీసీ శేపూరి రవీందర్, కాటం వెంకటేశం, బుద్ధుడు పాల్గొన్నారు.

● డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

నకిరేకల్: నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు రామలింగాల ఇందిర కోరారు. పట్టణంలో బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానిక ప్రైమరీ పాఠశాలలో డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహిస్తుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో దుర్గం మెగ్రాత్, కేశబోయిన సతీష్, దిలీప్, శంకర్, వెంకటేష్, మమత, శిరీషలు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - గౌతమ్‌నంద
-వెంకటేశ్వర - ఫిదా

చిట్యాల

సుజన - ఫిదా

శాలిగౌరారంలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు



శాలిగౌరారంలో విద్యార్థులకు సభ్యత్వం అందజేస్తున్న అశోక్

శాలిగౌరారం: శాలిగౌరారంలో బుధవారం టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదును టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు చౌగాని అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సభ్యత్వం ఇచ్చారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్‌కె.జహంగీర్, మహేశ్వరం వెంకన్న, తాటిపాముల శివాజీ, ఎస్‌కె.అన్వర్, మోషా, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

కేతేపల్లి: కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న యాట రమేష్ (46) అనారోగ్యంతో మృతి చెందాడు. కొద్ది రోజులుగా రమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో బుధవారం తెల్లవారుజామున రమేష్ మృతి చెందాడు. ఆయన స్వగ్రామం మునుగోడులో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేతేపల్లి ఎస్ఐ మద్దెల కృష్ణయ్య సిబ్బందితో హాజరయ్యారు. రమేష్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. మృతుడి అంత్యక్రియలకు శాఖాపరంగా రూ.25వేలు ఆర్థిక సాయం అందించినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : పట్టణ పరిధిలో పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో డ్రైనేజీలు పూడుకుపోయాయని, దీంతో మురుగు నీరు వీధుల్లో ప్రవహిస్తోందన్నారు. పట్టణ నడీబొడ్డులో చెత్తడంపింగ్‌లు ఉండటంతో దోమల, పందలు బెడద అధికంగా ఉందని, పలు కాలనీల్లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంత కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. పట్టణంలోని 25వ వార్డుకు తాగునీటి సరఫరా చేయాలని కోరుతూ కాలనీవాసులు బుధవారం కమిషనర్ సత్యబాబుకు వినతిపత్రం అందజేశారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

ఈ సందర్భంగా గోన అనీల్‌రావు మాట్లాడుతూ వార్డులోని సంతోష్‌నగర్, శివాజీనగర్, కృష్ణకాలనీలలో వర్షాభావ పరిస్థితులతో బోరులన్నీ ఎండిపోయాయని, దీంతో తాగునీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. నల్లా నీరు రెండురోజులకోసారి గంట సమయం మాత్రమే సరఫరా అవుతోందన్నారు. కాలనీకి ప్రతీరోజు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుని కాలనీలో నెకొన్న నీటి ఇబ్బందులు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జొన్నలగడ్డ కమలాకర్‌రెడ్డి, చిలుకూరి శ్యాం, నక్క రవిబాబు, ఎడల రమేష్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, శంకర్, మల్లేష్, గిరి, శివ, సతీష్, గంధం సైదులు, అంజయ్య, అయాబ్‌అలీఖాన్, విక్రమ్, శ్రవణ్, పవన్, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలి

● డాక్టర్ రమేష్‌కుమార్

మిర్యాలగూడ : గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించాలని బంజారా జాగరణ్ విద్యార్థి సంఘ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌రాథోడ్ కోరారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో ప్రతీ పదహారు మందిలో ఓ గిరిజనుడు ఉన్నాడని, అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేందర్‌చౌహాన్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే తీజ్ ఉత్సవాలను ఈ నెల 5న పట్టణంలో నిర్వహించున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి తేజావత్ రామచంద్రు, స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావు, చైర్‌పర్సన్ నాగలక్ష్మీ తదితరులు హాజరు కానున్నారన్నారు. సమావేశంలో శ్రీనునాయక్, బాలాజీ, నరేందర్, రాము, లక్ష్మణ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: చైర్‌పర్సన్


టైలరింగ్ చేస్తూ మహిళలను ఉత్సాహ పరుస్తున్న చైర్‌పర్సన్

మిర్యాలగూడ టౌన్: ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మీ అన్నారు. శ్రీరామనందా తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మలగం లక్ష్మణ్, రామకృష్ణ, రమేష్, సైదులు, నాగరాజు, చంటి, శోభ, నాగమణి, వెంకన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికులపై దాడిచేసిన వారిని అరెస్ట్ చేయాలి

మత్స్య కార్మిక సంఘం నియోజక వర్గం అధ్యక్షుడు పిడిగం నాగయ్య


మాట్లాడుతున్న మత్స్య కార్మిక నాయకులుపిడిగం నాగయ్య

పెద్దవూర: మండలంలోని పోతునూరు మత్స్య కార్మికులైన తాళ్ల శ్రీనును విచక్షణా రహితంగా దాడిచేసిన వారిని అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని మత్స్య కార్మిక సంఘం నియోజక వర్గం అధ్యక్షుడు పిడిగం నాగయ్య డిమాండ్ చేశారు. బుధవారం పోతునూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన గ్రామశాఖ అధ్యక్షుడు దాడిచేయడం ఎంతవరకు సరియైందని అన్నారు. ఆయన వెంట రెడ్డి యాదయ్య, తాళ్ళ మల్లయ్య, ఈద నాగయ్య, వెంకులు, సత్తయ్య, బాబు, పర్వతాలు తదితరులున్నారు.

సీఏం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

తిరుమలగిరి(సాగర్): ఇటీవల అనారోగ్యానికి గురై రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో చికిత్స పొందిన మండల కేంద్రానికి చెందిన బత్తుల అబ్బయ్య అనే వ్యక్తికి ప్రభుత్వం అందజేసినా 16వేల రూపాయల చెక్కును టీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ వెంకటేశంగౌడ్, రాంబాబు, నక్కల సైదిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం తప్పనిసరి: ఎంపీడీవో

మిర్యాలగూడ రూరల్: ఉపాధిహామి కూలీలందరూ జాబ్‌కార్డును, అకౌంట్‌ను ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంపీడీవో వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బ్యాంకర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల్లో అకౌంట్‌లేని ఉపాధిహామి కూలీలు అకౌంట్‌ను తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో అకౌంట్ తీయించేందుకు సీఎస్పీలు లేదా ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించాల్సిందిగా కోరారు. అనంతరం బ్యాంకు మేనేజరు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ఏపీవో శిరీష, బ్యాంకు మేనేజర్లు కెవీపీ సూర్యనారాయణ, దివాకర్ల శ్రీనివాస్, సీబీ రమణ పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ప్రభుత్వం

ఎర్యాలగూడ అర్బన్ : అనుభవరాహిత్యంతో ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుకుంటోందని బీసీ యువ విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలగిరి అంజి అన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల నిరుద్యోగులతో బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్ష ఉద్యోగాలిప్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న సీఎం కేసీఆర్ వందల సంఖ్యలోనే ఉద్యోగ నియామకాల ప్రకటనలు విడుదల చేశారన్నారు. అధిక సంఖ్యలో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన గురుకుల, గ్రూప్-2 పరీక్షల నిర్వహణలో టీపీపీఎస్సీ ఘోరంగా విఫలమైందన్నారు. అత్యంత బాధ్యతగా వ్యవహరిస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తూ పరీక్షలు నిర్వహించని పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు. ఇప్పటి వరకూ నిర్వహించిన అన్ని పరీక్షలూ ఏదో ఒక కారణంతో కోర్టు పరిధిలోకి వెళ్లాయన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చకుండా బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఇండ్ల గణేష్, రాచూరి వేణు, ప్రవీణ్‌నాయుడు, ఉపేందర్, శంఖు, షారూఖ్, పోహల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంజి

డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వం డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ విద్యార్థుల సమక్షంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకార వేతనాలు, ఫీజురీయంబర్స్‌మెం ట్ బకాయిలు రూ.200 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, శ్రీకాంత్, క్రాంతి, సిద్దు, సైదా, స్వాతి, వందన, సంధ్య,ప్రియాంక పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఖాతాదారుల బంగారం వేలంపై విచారణ

దామరచర్ల : మండలకేంద్రంలోని ఆంధ్రా బ్యాంకులో సమాచారం ఇవ్వకుండానే గడువు ముగిసిందంటూ తాకట్టు బంగారాన్ని వేలం వేశారని సంబంధిత ఖాతాదారుల ఫిర్యాదు మేరకు బుధవారం జోనల్ ఏజీఎం ఎన్ఎస్‌వీఎన్ రెడ్డి విచారణ చేపట్టారు. బ్యాంకు అధికారులు, బాధిత ఖాతాదారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. 12మంది బాధితుల పక్షాన సీపీఎం నాయకులు అధికారులతో చర్చలు జరిపారు. విచారణలో బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఖాతాదారులు డబ్బులు జమ చేసినా సంబంధిత ఖాతాల్లో ఆ డబ్బు జమ కాలేదు. దీనికి పరిహారంగా సదరు బ్యాంకు మేనేజర్ సుమారు రూ. 1.50 లక్షలు బాధితులకు చెల్లిస్తామని తెలిపారు. ఆయనవెంట మిర్యాలగూడ చీఫ్ మేనేజర్ శ్రీనివాసన్ ఉన్నారు. విచారణలో సీపీఎం జిల్లా నాయకులు రవినాయక్, సపావట్ పాపానాయక్, కార్యదర్శి ప్రకాశ్‌నాయక్ పాల్గొన్నారు.


విచారణ నిర్వహిస్తున్న అధికారులు

విలీన ప్రతిపాదనను విరమించుకోవాలి

మిర్యాలగూడ రూరల్: మండలంలోని బాదలాపురం గ్రామపంచాయతీని మనిసిపాలిటీలో విలీనం చేయాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నట్లు బుధవారం విలేకరులకు తెలిపారు. పంచాయతీలో అధికబాగం కూలీ చేసుకొని జీవనం సాగించే కుటుంబాలే అధికంగా ఉన్నాయని తెలిపారు. మునిసిపాలిటీలో విలీనం చేస్తే ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందని అదేవిధంగా రాజకీయ పెత్తనాలు అధికమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ తీర్మాన కాపీని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు అజ్మీర జ్యోతి, పంతంగి సత్యనారాయణ, బద్రు, ధనమ్మ, గణేష్, గండె పెదలింగయ్య, చిమట, చిన్నబజార్ తదితరులు పాల్గొన్నారు.

ఐదోరోజు కొనసాగిన ఎమ్మార్పీఎస్ రిలే దీక్ష



నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


హాలియా: ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్ఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్ఆర్‌పీఎస్ జిల్లా నాయకులు గడుసు సైదీష్‌మాదిగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణపై తన మొండి వైఖరీ మార్చుకొని మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్, బుడిద విజయ్, చింతలచెర్వు రత్నం, తక్కెళ్లపల్లి శ్రీను, విశ్వం, మంద తిరుపతయ్య, శ్రీను, రావులపాటి ఎల్లయ్య, జిల్లా సైదులు, లింగాల విజయ్, సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లును అడ్డుకునేందుకే గైర్హాజరు

మిర్యాలగూడ టౌన్: బీసీ బిల్లును అడ్డుకునేందుకే 30మంది బీజేపీ ఎంపీలు రాజ్యసభలో చర్చకు హాజరు కాలేదని బీసీ విద్యార్థి సంఘం జాతీయ నాయకుడు జాజుల లింగయ్యగౌడ్ అన్నారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ అగ్రకుల ఎంపీలు బీసీ కమీషన్ బిల్లును ఆమోదం పొందకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, కాకునూరి రామకృష్ణ, మహేష్‌చారి, నాగేశ్వరరావు, నాగరాజు, కొండల్, బ్రహ్మం, బాలకృష్ణ, కల్యాణ్, రాజేష్, అంజయ్య, ఉదయ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ అధ్యక్షుని జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45	దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
PVR - మాదాపూర్ 4.10,10.30	- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
PVR - బంజారాహిల్స్ 10.15,7.55	- ఉప్పల్ 10.50,7.40
PVR - పంజాగుట్ట 11.00,7.25	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
PVR - కూకట్‌పల్లి 12.40,7.15	- అత్తాపూర్ 10.50,4.30
INOX - బంజారాహిల్స్ 1.30,7.40	- కాప్రా 10.50,4.40
INOX - కాచిగూడ 1.00, 7.10	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
AMEERPET - అమీర్‌పేట్ 10.45,10.50	- ఎల్.బి.నగర్ 2.10.,7.45
SHAMEERPET - శామీర్‌పేట్ 4.50	షా - చింతల్ 11.15,6.15
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
Cine Planet - కొంపల్లి 10.45,7.40	

రాధికా - వరంగల్	తేజా మ్యాక్స్ - సూర్యాపేట్	మహేశ్వరి - కొత్తగూడెం
నర్తకి ఎ/సి - ఖమ్మం	కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ	భద్రాద్రి - భువనగిరి
రాజా డీలక్స్ - కరీంనగర్	శ్రీనివాస - సిద్దిపేట	నటరాజ్ - జగిత్యాల
అశోకా - నిజామాబాద్	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	రాజేష్ - గోదావరిఖని	70 ఎంఎం ఎ/సి జడ్చర్ల


రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎ/సి -అబిడ్స్ 11.30AM
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతిమ - కరీంనగర్
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	
రామకృష్ణ - వరంగల్	రంగ ఎ/సి - వనపర్తి	కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం

Releases - 9296509333 / 9989522999



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్	రాజా డీలక్స్ - కరీంనగర్	నటరాజ్ - హుస్నాబాద్	నవరంగ్ - గద్వాల్
శ్రీదేవి - నిజామాబాద్	తిరుమల ఎ/సి - నిర్మల్	పరమేశ్వర - కొత్తగూడెం	రామకృష్ణ - వరంగల్
నటరాజ్ - ఆదిలాబాద్	రంగ ఎ/సి - వనపర్తి	సితారా - సంగారెడ్డి	రాఘవ - మిర్యాలగూడ
కిన్నెరసాని - ఖమ్మం	సాయిబాలాజీ - సత్తుపల్లి	వాసవి ఎ/సి - మధిరా	

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 6.15PM	Cinépolis - కూకట్‌పల్లి 5.10PM
ASIAN ఉప్పల్ 4.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 2.20PM
PVR కూకట్‌పల్లి 10.30PM	Cinépolis 4.55PM GLOBAL

రేపే బ్రహ్మాండమైన విడుదల



చిన్మయానంద ఫిలింస్, త్రూ పిఆర్‌కె ఫిలింస్ రిలీజ్ - 9154578901

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

PRASADS PVR PVR PVR PVR INOX INOX AMEERPET SHAMEERPET
Cinépolis Cinépolis Cinépolis TIVOLI Cine Planet ASIAN ASIAN
ASIAN ASIAN RADHIKA ASIAN Cinetown ASIAN ASIAN GEETHA ASIAN

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	??? - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ - కోదాడ

మరియు మీ అభిమాన థియేటర్లలో N CINEMAS 9000181796



వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
PRASADS 10.30,11.00,11.45,2.15,2.30,4.15,5.00,5.15,5.30,7.45,8.15,10.30,11.00
PVR ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45
BIG Cinemas AMEERPET ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis ATTAPUR అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30
Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35
దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15
INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00
INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15
SVR MULTIPLEX L.B.NAGAR ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15
ASIAN SHAH SHAHENSHAH షెహెన్ షా - చింతల్ - 11.30,2.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

రేపటి నుండి:

BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం
శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
కృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్
SSV సినీస్క్వేర్ 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

రేపటి నుండి

వెంకటేశ్వర - ఆమన్‌గల్
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మి శ్రీనివాస - ఎన్కూర్
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
కమల ఎ/సి - భైంసా
శ్రీలక్ష్మి - డోర్నకల్
అచ్చిరెడ్డి - హాలియ
దుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
శ్రీనివాస - కడ్తాల్
శ్రీప్రేమ - తుక్కుగూడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తిరుమల - ములుగు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 నల్లగొండ
గురువారం 3 ఆగస్టు 2017

హజ్ యాత్రికులకు సన్మానం

నల్లగొండ: జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లింలను కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ బుధవారం సన్మానించారు. హజ్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా నుంచి వెళ్లే హజ్ యాత్రికుల సంఖ్య ఈ ఏడాది పెరిగిందన్నారు. మొత్తం 132 మంది వరకు హజ్‌కు వెళ్తున్నట్లు తెలిపారు. యాత్రికుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. సమావేశంలో హజ్ యాత్ర కమిటీ అధ్యక్షుడు మౌలానా ఎహసానుద్దీన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అఫ్జలుద్దీన్, కోశాధికారి అబ్దుల్ జబ్బార్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.


హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లింలను సన్మానిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, తదితరులు, (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న మంత్రి తలసాని

చేప పిల్లల పెంపకానికి
ప్రణాళికలు రూపొందించాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నల్లగొండ టౌన్: అధికారులు సమన్వయంతో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో చేప పిల్లలు సొసేందుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మత్స్య శాఖ, గొర్రెల పంపిణీ పథకాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఏడాది రాష్ట్రంలో 77 జలాశయాలు, 4647 మత్స్యశాఖ చెరువులు, 19,465 పంచాయతీ కుంటల్లో సొసేందుకు ఉచితంగా 70 కోట్ల చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో కొనుగోలు కమిటీల ఆధ్వర్యంలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా టెండర్లు పిలిచి చేపపిల్లల కొనుగోలు ధరలు నిర్ణయిస్తామన్నారు. జిల్లా స్వరూపాన్ని బట్టి ప్రణాళిక ఉండాలని, చేప పిల్లల నాణ్యత, సైజు, కౌంటింగ్ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. నియోజకవర్గంలో చేప పిల్లల పంపిణీ సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు వారు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు రెవెన్యూ, మండల ాభివృద్ధి అధికారులను భాగస్వాములను చేసి పారదర్శకతతో చేపట్టాన్నారు. ఒక రిజర్వాయర్ వద్ద మత్స్య సహకార సంఘాల సభ్యులు, మత్స్యకారులకు అవగాహన కల్పించాలని సూచించారు. చేప పిల్లలు చేరిన రెండు గంటల్లోగా నీటిలో వదలాలని, ఉదయం 7 నుంచి 11 గంటల మధ్యలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో మత్స్య అభివృద్ధి పథకం కింద చేపల మార్కెట్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ, జిల్లాలో చేపల పంపిణీకి అన్ని చర్యలు చేశామన్నారు. 8 జలాశయాలు, 212 మత్స్యశాఖ చెరువులు, 1464 పంచాయతీ కుంటల్లో 35-40 మి.మీ. సైజు చేప పిల్లలు 334.93లక్షలు, 80-100 మి.మీ. సైజు చేప పిల్లలు 159.12 లక్షలు పంపిణీ చేసేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గొర్రెల అభివృద్ధి సమాఖ్య ఫెడరేషన్ చైర్మన్ రాజయ్య యాదవ్, మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఫెడరేషన్ ఎండీ లక్ష్మారెడ్డి, జిల్లా నుంచి జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత, పశు సంవర్ధక శాఖ జేడీ సిహెచ్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో స్వస్తివాచనంతో
పవిత్రోత్సవాలకు శ్రీకారం


బాలాలయంలో హోమపూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్ : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం స్వస్తి పుణ్యాహవచన పూజలతో సంప్రదాయరీతిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం పలికారు. వేకువజామున స్వయంభువులను ఆరాధించి బాలాలయంలో నిత్య పూజలు చేపట్టారు. అనంతరం బాలాలయ కల్యాణమండపంలో విశేష హోమం చేసి నవ కలశాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను నవకలశాలతో అభిషేకించిన అర్చకులు తులసీ దళాలతో అర్చనలు చేశారు. సాయంత్రం బాలాలయ మండపంలో స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దారు. దేవతల సేనానాయకుడు విశ్వక్సేనుడిని ఆరాధిస్తూ వేద మంత్రాలతో పుణ్యాహవచనం జరిపి పవిత్రోత్సవ వేడుకలకు తెరతీశారు. ఆలయం లో, పరిసర ప్రాంతాల్లో పుణ్యాహవాచన జలంతో సంప్రోక్షణ జరిపారు. ఉత్సవ ముఖ్య ఘట్టమైన అంకురారోపణ పర్వాలను ఆగమశాస్త్ర పద్ధతిలో జరిపారు. పుట్టమట్టికి ప్రత్యేక పూజలు చేసి మట్టిని పాలికల్లో నింపి నవధాన్యాలను పోసి పాలతో అభిషేకించారు. ఉత్సవాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తొలిరోజున పుణ్యాహవచనం చేసి అంకురారోపణ పూజా పర్వాలను చేపట్టినట్లు పూజారులు తెలిపారు. ఈ వేడుకలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, అర్చక బృందం నిర్వహించగా దేవస్థాన ఈవో గీతారెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఏఈవో దోర్బల భాస్కరశర్మ, పర్యవేక్షకులు సంగ్ర మల్లేశం, గజ్వేల్ రఘు, సిబ్బంది పాల్గొన్నారు.


పుణ్యాహవచన పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


పుణ్యాహవచన సామాగ్రి తీసుకువస్తున్న అర్చకులు


ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన లక్ష్మీ నృసింహుడు

ముందు పరిహారం.. పునరావాసమివ్వండి

- తర్వాతే రిజర్వాయర్ భూసేకరణ సర్వేపనులు
- అధికారులకు తేల్చిచెప్పిన బస్వాపూర్ ముంపు బాధితులు

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

తరతరాలుగా ఈ భూమిని నమ్ముకుని బతుకుతున్నాము.. ఇదే గ్రామంలో జీవిస్తున్నాము.. ఇప్పుడు వచ్చి ఇక్కడ రిజర్వాయర్ కడతామని అంటే ఎక్కడికి పోయేది.. ఎలా బతికేది.. ముందు మా భూములకు, ఇళ్లకు పరిహారం ఎంత చెల్లిస్తారో నిర్ణయించండి.. పునరావాస చర్యలు పూర్తి చేయండి.. ఆ తర్వాతనే భూసేకరణకు సర్వే పనులు చేపట్టండని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలు అధికారులకు తేల్చిచెప్పారు.. తమకు స్పష్టత ఇవ్వకుండా ఎటువంటి సర్వేలు నిర్వహించవద్దని అధికారులకు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.. కాళేశ్వరం ప్రాజెక్టు కింద బస్వాపూర్ వద్ద 11.39 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ విస్తరణను ప్రభుత్వం చేపడుతోంది. ఇందుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం భువనగిరి ఆర్డీవో ఎంవీ భూపాల్‌రెడ్డి, తహసీల్దార్ కె. వెంకటరెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్‌లో నిర్వాసితుల అభిప్రాయ సేకరణకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు బీఎన్‌తిమ్మాపూర్, బస్వాపూర్, వడపర్తి, లప్పనాయక్ తండా, చోక్లతండా, కొక్యాతండాకు చెందిన ముంపు బాధితులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. రిజర్వాయర్‌కు సేకరిస్తున్న భూములకు పరిహారం ముందుగా నిర్ణయించిన తర్వాతనే తమ భూముల్లో సర్వే చేపట్టాలని నిర్వాసితులు కోరారు. అయితే ప్రభుత్వానికి నిర్వాసితులకు పునరావాస చర్యలు, పరిహారం చెల్లింపులకు నివేదిక పంపించడానికి ముందస్తుగా క్షేత్రస్థాయిలో సర్వేలు అవసరమని, సర్వే పనులకు అడ్డుతగలవద్దని ఆర్డీవో ఎంవీ భూపాల్‌రెడ్డి రైతులకు నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. అయితే అందుకు వారు ససేమిరా అంటూ.. ముందుగా తమకు ఎంత పరిహారం చెల్లిస్తారో నిర్ణయించాల్సిందేనని చెప్పారు. సీలింగ్ భూములు, జాగీర్దార్ భూముల్లో కబ్జాలోగల రైతులకే పరిహారం చెల్లించాలని, పరిసరాల్లో ఎకరానికి రూ.30లక్షల ధరలు ఉన్నందున ఆ దామాషాలోనే పరిహారం చెల్లించాలని, 250 గజాల స్థలంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మాణం చేయాలని, ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని, వ్యవసాయ కూలీలు, కుల వృత్తిదారులకు పునరావాసం, ఉపాధి కల్పించాలని, బోర్లు, బావులు, చెట్లకు, పశువుల షెడ్లకు న్యాయమైన పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సభలో బీఎన్ తిమ్మాపూర్ సర్పంచ్ ఎడ్ల సుమీల, సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డితో పాటు ముంపు ప్రభావిత గ్రామాల పంచాయతీ సభ్యులు, బాధితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


భువనగిరి ఆర్డీవో ఎంవీ భూపాల్‌రెడ్డితో వాగ్వివాదం చేస్తున్న గ్రామస్థులు


గ్రామ సభకు హాజరైన ముంపు ప్రభావిత గ్రామాల నిర్వాసితులు

మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్
పిల్లలందరికీ వేయించాలి

- కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉప్పల్

నల్లగొండ టౌన్: మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ పిల్లలందరికీ వేయించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాసంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసున్న పిల్లలకు టీకా వేయించాలన్నారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 23 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టీకా వేసే సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, అదేవిధంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో కరపత్రాలు విడుదల చేశామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎంఎంఆర్ పేరుతో ఈ టీకాకు రూ.2వేల నుంచి రూ.3వేల వరకు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం దీన్ని ఉచితంగా అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌వో భానుప్రసాద్, డీఐవో రామకృష్ణ, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ సంతోష్‌సాహు, పీస్ సంస్థ ఎన్‌జీవో డైరెక్టర్ నిమ్మయ్య పాల్గొన్నారు.